
1
నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం 5 ఏప్రిల్ 2023



నాల్గో రోజూ వీవోఏల నిరవధిక సమ్మె

- సమస్యలు పరిష్కారమయ్యే వరకూ సమ్మె చేస్తామంటున్న వీవోఏలు





నవతెలంగాణ- నిజాంపేట

నిజాంపేట మండల వ్యాప్తంగా గ్రామీణ అభివృద్ధి శాఖ సెర్ప్‌లో పని చేస్తున్న వీఓఏలు నిరవధిక సమ్మె బాట పట్టారు. తమ సమస్యలను పరిష్కరించాలంటూ శనివారం మొదలుపెట్టిన సమ్మె మంగళవారం రోజూ కొనసాగింది. ఈ సందర్భంగా వీఓఏ ల సంఘం అధ్యక్షురాలు లలిత మాట్లాడుతూ 24 సంవత్సరాలుగా గ్రామీణాభివృద్ధి శాఖ(సెర్ప్)లో పని చేస్తున్న వీవోఏల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నెలకు కేవలం రూ.3,900 వేతనం చెల్లించడంతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. వీఓఏల సమస్యలు పరిష్కారమయ్యే వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో విఓఏ కార్యదర్శి రేణుక, సెక్రటరీ సునీత, రామలక్ష్మి,నాగరాణి, మంగా,నందిని, మంజుల ,శ్యామల ,భార్గవి రజిత ,సౌందర్య,కవిత, లక్ష్మి, స్వప్న, రఫిత, తదితరులు పాల్గొన్నారు

ఐకేపీ వీవోఏల సమస్యలు పరిష్కరించాలి.

నవతెలంగాణ తూప్రాన్ రూరల్ మనోహరాబాద్

ఇందిరా క్రాంతి పథంలో పనిచేస్తున్న వీవోఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 17 నుంచి చేపట్టే సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఐకేపీ వీవోఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మనోహరాబాద్ మండలంలోని అన్ని గ్రామాల ఐకేపీ వీవోఏలు సీఐటీయూ ఆధ్వర్యంలో ఏపీఎం పెంటాగౌడ్‌కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ నుండి ఐకెపి వీవోఏ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నారని ఆయన అన్నారు . వెంటనే ప్రభుత్వ స్పందించి ఐకెపి వివోఏ ల పరిష్కరించే విధంగా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో గ్రామస్థాయిలో మెదక్ జిల్లా వ్యాప్తంగా సుమారు 700 మంది ఐకెపివివోఏఏలు పని చేస్తున్నారని తెలిపారు. 19 సంవత్సరాల నుండి గ్రామాలలో మహిళల అభ్యున్నతికి మహిళా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తూ మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికి వారికి అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహిస్తూ వారికి లోన్స్ ఇపిస్తూ తిరిగి సకాలంలో చెల్లించే విధంగా ప్రోత్సహిస్తున్నారని గుర్తు చేశారు. డ్వాక్రా మహిళా సంఘాలు నిర్వహిస్తున్న లావాదేవీలన్నీ పుస్తక నిర్వహణ చేస్తూ ఎస్ హెచ్ జి లైవ్ మీటింగ్ పెట్టి అన్ని సంఘాలు ఆన్లైన్లో ఎంటర్ చేస్తున్నారని తెలిపారు. మహిళా సంఘం పనులు కాకుండా ప్రభుత్వం చేపడుతున్న అన్ని రకాల సంక్షేమ పథకాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి 8 ఏళ్ల దాటినా వీవోఏల బతుకులు ఏమీ మారలేదన్నారు. వీవోఏలకు సెర్ప్ నుండి కేవలం రూ.3,900 గౌరవ వేతనం మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. వీవోఏలకు కొత్త కొత్త సర్వేలు చేపిస్తూ పని భారం పెంచుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామస్థాయిలో అతి తక్కువ వేతనంతో పని చేస్తున్నారని తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని చాలాసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. రోజురోజుకు ఆన్లైన్ పనులతో పనిభారం పెంచుతున్నారని తెలిపారు. పనికి తగ్గ గుర్తింపు వేతనం ఇవ్వడం లేదన్నారు. ఈ మధ్యకాలంలో ప్రభుత్వం సెర్ప్ సిబ్బందికి వేతనాలు పెంచడం చాలా సంతోషమని, ఐకేపీ వీవోఏ కనీస వేతనం అమలు చేయాలని కోరారు. వీవోఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. రూ.10 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు. సెర్ప్ నుండి ఐడి కార్డ్ ఇవ్వాలన్నారు. గ్రామ సంఘాల గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతి నెలా వేతనాలు వీవోఏల వ్యక్తిగత ఖాతాలకు మళ్లించాలన్నారు. వీవోఏలతో ఆన్లైన్ పనులు చేయించకూడదని తెలిపారు. వీవోఏలపై మహిళా సంఘాల ఒత్తిడి ఎక్కువగా ఉన్నందున ఎస్‌హెచ్‌జీలకు వీఎల్ఆర్ అభయ హస్తం డబ్బులు చెల్లించాలన్నారు. ఎస్‌హెచ్‌జీ, వీఏ లైవ్ మీటింగ్స్ రద్దు చేయాలని, అర్హులైన వీవోఏలను సీసీలుగా ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మంజుల, సునీత, దేవి, అమృత, నవనిత, అశ్విని సునంద ,కల్పన తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ వెళ్లిన రైతు సంఘం నాయకులు



నవ తెలంగాణ - సిద్దిపేట

జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నాలో పాల్గొన డానికి సిద్దిపేట జిల్లా నుంచి తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చల్లారపు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఢిల్లీకి బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల వారినీ తన పాలనతో ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. జంతర్మంతర్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయడానికి తెలంగాణ రైతు సంఘం నాయకులు తరలి వెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండు అయిలయ్య, నాగిరెడ్డి బాల్ రెడ్డి, రాపోలు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-తొగుట

ఉపాధిహామీ పనులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బొడ్డు నర్సింలు కోరారు. మంగళవారం మండలంలోని చందాపూర్ గ్రామంలోని ముచ్చ పోతోని కుంటలో ఉపాధిహామీ పనులను సర్పంచ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరు పనుల్లో భాగస్వామ్యం కావాలని కోరారు.పనులకు వెళ్లిన కూలీలు పనులకు ముందు, పనుల తర్వాత ఫొటో దిగిన తరువాత ఆన్‌లైన్ లో అప్ లోడ్ చేస్తేనే పనులకు హాజరైనట్లు అని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జక్కుల మహేశ్వరి,ఎఫ్ఏ కవిత, ఉప సర్పంచ్ రామచంద్రం, ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

మహిళలకు వైద్య పరీక్షలు



నవతెలంగాణ-మర్కుక్

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేకంగా మహిళల ఆరోగ్య సమస్యలకు ప్రత్యేక వైద్య పరీక్షలు, సేవలను మహిళ వైద్యులతో అందించడం జరుగుతుందని మర్కుక్ వైద్యాధికారి డా.శశిశ్రీ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మహిళల ఆరోగ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా బీపీ,షుగర్, రక్తహీనత, థైరాయిడ్, హిళలకు సంబంధించిన సమస్యలకు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు, అంతస్థుల కంటే ఆరోగ్యం ముఖ్యమని, ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని,ప్రతి ఒక్కరు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో డా.శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, ఆరోగ్య సిబ్బంది, తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి కౌన్సిలర్ సాయం



నవ తెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 13 వ వార్డుకు చెందిన ఆస సువర్ణ గత కొద్ది రోజుల కిందట అనారోగ్యంతో మరణించడం బాధాకరమని 14 వ వార్డు కౌన్సిలర్ ఆస యాదగిరి విచారం వ్యక్తం చేశారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు మంగళవారం సువర్ణ భర్త ఆస మహేష్‌ను పరామర్శించి ఒక క్వింటల్ బియ్యాన్ని అందజేశామన్నారు. కోఆప్షన్ సభ్యుడు ఆస స్వామి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గన్నె భూమిరెడ్డి, ఆస బక్కయ్య, నర్సింలు, అభినయ్ ఉన్నారు.

పేపర్ల లీక్‌పై సమగ్రమైన విచారణ జరిపించాలి

- పెండింగ్‌లో ఉన్న రూ.5 వేల కోట్ల స్కాలర్ షిప్స్, ఫీజురీయంబర్స్‌మెంట్స్ విడుదల చేయాలి
- సిద్దిపేటలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సమావేశాలు ప్రారంభం



నవ తెలంగాణ - సిద్దిపేట

తెలంగాణ రాష్ట్రంలో వరుసగా పదో తరగతి పేపర్లు బయటకు రావడంపై తక్షణమే సమగ్రమైన విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు డిమాండ్ చేశారు. సిద్దిపేట శివమ్ గార్డెన్స్‌లో ఈ నెల 4, 5, 6వ తేదీలలో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సమావేశాలను రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ రాష్ట్రంలో వరుసగా పేపర్ లీకుల ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం, విద్యా శాఖ మంత్రి కనీసం స్పందించలేదని, విద్యార్థులకు భరోసా ఇచ్చేలాగా ప్రభుత్వం స్పందించాలని అన్నారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీపై కూడా ప్రభుత్వం ప్రకటనలు నిరుద్యోగులకు భరోసా ఇచ్చేలాగా లేవని, ఈ ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జీతో సమగ్రమైన న్యాయ విచారణ జరిపించాలని, గ్రూప్ -1, ఇతర పరీక్షలు వాయిదా, రద్దు వల్లన నష్టపోయిన విద్యార్థులకు నెలకు రూ.20 వేల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గత 5 యేండ్ల నుండి ఫీజు రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ 5 వేల కోట్లు రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని ప్రభుత్వం విడుదల చేయాలని, వాటిని విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. విద్యారంగం పట్ల ప్రభుత్వం మరింత కేంద్రీకరణ పెట్టాలని అన్నారు. కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలలో ఫీజులు లక్షల రూపాయల పెంచుతున్నారని, వాటిని ప్రభుత్వం నియంత్రించేందుకు చట్టం చేయాలని డిమాండ్ చేశారు. పలు సమస్యలపై తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికోండ రవి, దాసరి ప్రశాంత్, బావికాడిశంకర్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు వనం రాజు, బి.అనిల్ , మిశ్రీన్ సుల్తానా, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆర్.అరవింద్, సిద్దిపేట జిల్లా నాయకులు ఆముదాల రంజిత్ రెడ్డి , కొండం సంజీవ్ , కరోళ్ల నవీన్, నాచారం శేఖర్, చెప్యాల సంతోష్, మధు , రోహిత్ ,తదితరులు పాల్గొన్నారు.

పూలె, అంబేద్కర్ సందేశ్ యాత్రలో పాల్గొనాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఈ నెల 30 వరకు జరిగే పూలే, అంబేద్కర్ సందేశ్ యాత్రలలో యువకులు, దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం సంగారెడ్డిలోని కేవీపీఎస్ జిల్లా కార్యాలయంలో యాత్ర కరపత్రంను విడుదల చేశారు. అనంతరం మాణిక్ మాట్లాడుతూ మహనీయుల జయంతులను పురస్కరించుకొని జిల్లాల్లో బైక్ యాత్రలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. భారత రాజ్యాంగం రిజర్వేషన్లు ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన ప్రాధాన్యతను వివరిస్తామన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజ్యాం గంలోని సూత్రాలను తొలగిస్తున్నదన్నారు. దళిత, గిరిజనులకు రిజర్వేషన్ లేకుండా చేయడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని తేవాలని చూస్తున్నదని విమర్శించారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఏప్రిల్ 7,8 తేదీలలో, సంగారెడ్డి, ఆందోల్ నియోజకవర్గాలలో ఏప్రిల్ 10,11,12 తేదీల్లో జహీరాబాద్, పటాన్చెరువు నియోజకవర్గాలలో జరిగే పూలే అంబేద్కర్ సందేశ్ బైక్ యాత్రలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి. అశోక్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యులు దాస్, నాయకులు శ్రీనివాస్, సతీష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

నవ తెలంగాణ హవేలీ ఘనపూర్





తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని, నూతన గ్రామ పంచాయతీలతోనే తండాల అభివృద్ధి జరుగుతుందని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం హవేళిఘనాపూర్ మండలం ఔరంగాబాద్ తండాలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాతనే గ్రామాల అభివృద్ధి జరిగిందని రైతుబంధు రైతు బీమా కల్యాణ లక్ష్మి షాది ముబారక్ వంటి పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.అనంతరం మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి రాజ్ పెట్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రేణుక దేవి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధ్యక్షురాలు ఎం లావణ్య రెడ్డి,తహసిల్దార్ నవీన్ కుమార్, ఎంపీడీవో శ్రీరామ్, ఆర్ ఐ మహేష్ ,హవేలీ ఘనాపూర్ ఎస్సై శేఖర్, హవేళిఘనాపూర్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్.శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రాజేందర్ రెడ్డి,మెదక్ రైతుబంధు అధ్యక్షులు కిష్టయ్య, ఔరంగాబాద్ తండా సర్పంచ్ లడికి ఫుల్ సింగ్, ఎంపీటీసీ. మంగ్యా, సర్పంచ్ లు సరిత సాయ గౌడ్, యామిరెడ్డి,నిజ్జని. లింగం,రాజుపేట ఎంపీటీసీ స్వప్న దుర్గారావు,వాడి ఎంపీటీసీ జ్యోతి సిద్దిరాం రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు మేకల సాయిలు రామచంద్ర రెడ్డి,రమేష్, సాయ గౌడ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ

నవతెలంగాణ మెదక్ రూరల్

మెదక్ మండలం గుట్టకిందిపల్లి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనం, పాతూరు గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న ప్రైమరీ హెల్త్ కేర్ సబ్ సెంటర్ భవనం పనులకు మంగళవారం మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలనకు ఇప్పటికీ చాలా మార్పులు వచ్చాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో 24 గంటల కరెంట్, పింఛన్లు ఇస్తున్నామన్నారు. వృద్ధులకు భరోసా ఇస్తున్నామన్నారు. ఆడబిడ్డలకు పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఇస్తున్నామన్నారు. కాంగ్రెస్,బిజెపి పాలనలో రైతు బంధు, మంచి నీళ్లు, కరెంట్ ఇవ్వాలనే ఆలోచన ఎందుకు రాలేదని ప్రశ్నించారు. దేశంలో 70 లక్షల క్యూసెక్కుల నీరు వృథా అవుతున్నా ప్రాజెక్టులు కట్టలేదన్నారు. కేసీఆర్ ఆలోచన మేరకే ప్రభుత్వ పథకాలు. రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తూ పెట్టుబడి సహాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ అని అన్నారు. నల్ల చట్టాలు కేంద్రం తెచ్చి రైతులను ఇబ్బంది పెడుతోందన్నారు. ఖాళీ స్థలం ఉన్న వారికి రూ.3 లక్షలు ఇస్తామని మరో వారంలో జీవో వస్తుందని అన్నారు. ఉద్యమంలో కష్టపడ్డాం, మీరిచ్చిన బలంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి, మెదక్ ఎంపీపీ యమునా జయరాం రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి,గుట్ట కిందిపల్లి పాతూరు,మక్త భూపతిపూర్ గ్రామ సర్పంచ్ లు సిహెచ్ నర్సమ్మ, లింగవ్వ, నర్సింలు, ఎంపిడిఓ శ్రీరాములు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దొంగతనం నెపంతో నా భర్తను కొట్టి చంపిండ్రు


కలెక్టర్, ఎస్పీలకు మృతుడి భార్య ఫిర్యాదు

నవతెలంగాణ-సంగారెడ్డి



వైరు దొంగతనం చేశాడనే నెపంతో ముప్పై మంది తన భర్తను చిత్రహింసలకు గురి చేసి హత్య చేశారని, నిందితులను కఠినంగా శిక్షించాలని మృతుడి భార్య మంగళవారం డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్‌ల ఆధ్వర్యంలో కలెక్టర్‌కు, ఎస్పీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుమ్మడిదల మండలానికి చెందిన బేడ బుడగ జంగం కులస్తుడు, దళితుడైన తన భర్త మద్దెల మల్లేశంను గత నెల 25న వైరు దొంగలించాడనే నెపంతో కొందరు రైతులు చిత్రహింసలకు గురి చేశారన్నారు. కరెంట్ షాక్ పెట్టి విపరీతంగా కొట్టారని, దీంతో తన భర్త మృతి చెందాడని వాపోయింది. తన భర్త చావుకు కారణమైన30 మందిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసింది. ఎస్సీ, ఎస్టీ పిఓఏ చట్టం-1989 ప్రకారం తక్షణ సహాయం, నష్ట పరిహారం, పునరావాసం కల్పించాలని కోరుతున్నది. అనంతరం శంకర్, మాణిక్‌లు మాట్లాడుతూ.. వైరు దొంగతనం చేశాడనే నెపంతో ఒక దళితుడిని రాత్రంతా చిత్రహింసలకు గురిచేసి.. కరెంట్ షాక్ పెట్టి మరీ చంపడం అమానవీయమన్నారు. ఈ హత్యపై పోలీసులు హత్య, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు నమోదు చేసి కొంత మంది నిందితులను అదుపులోకి తీసుకున్నప్పటికీ.. రైతు సంఘం అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, రామిరెడ్డి, ఆనంద్ రెడ్డి, నర్సింహ్మా రెడ్డి తదితర 30 మంది నిందితులను తప్పించేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధకచట్టం ప్రకారం 8 లక్షల 25 వేల రూపాయల నష్టపరిహారాన్ని వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. తక్షణ సాయంగా బియ్యం, నూనె, పప్పు దినుసులు అందించే విధంగా జిల్లా అధికారులను ఆదేశించాలన్నారు. బాధిత కుటుంబంలో ముగ్గురు పసిపిల్లలు ఉన్నారని వారిని వెంటనే సంక్షేమ గురుకులాల్లో చదివించేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత మహిళకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని,పెన్షన్ అందించాలని కోరారు. గ్రామంలోని బేడ బుడగ జంగం కులానికి చెందిన దళితులకు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ కార్డులను అందించలేదని.. వెంటనే జాబ్ కార్డులను అందజేసి పని కల్పించాలన్నారు. భూపంపిణీ చేయాలని డబుల్ బెడ్ రూమ్ లను నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర నాయకులు అర్.లక్ష్మీపులి కల్పన, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అశోక్, సహయ కార్యదర్శి ప్రవీణ్, బేడ బుడగ జంగం అధ్యక్షుడు యం.అంజయ్య, ప్రభాకర్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు నీరుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



నవ తెలంగాణ మెదక్ టౌన్ : పదో తరగతి సెకండ్ లాంగ్వేజ్ పరీక్షను మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా మెదక్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పరిశీలించారు. విద్యార్థులు పరీక్ష రాస్తున్న విధాన సరళిని పరిశీలించారు. అదనపు కలెక్టర్ రామాయంపేట లోని వివేకానంద పాఠశాల పరీక్షా కేంద్రాన్ని, జిల్లా విద్యాశాఖాధికారి మెదక్, రామాయంపేట, నిజాంపేట్ లోని కేంద్రాలను, మెదక్ ఆర్డిఓ మెదక్, రామాయంపేట, చేగుంట, నార్సింగి, చిన్న శంకరంపేట, వెల్దుర్తి, అల్లాదుర్గ్, రేగోడ్, పెద్ద శంకరంపేట్‌లోని పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.

కేదారినాథ్ అన్నదాన సేవాసమితి సేవలు అభినందనీయం



నవ తెలంగాణ - సిద్దిపేట

కేదారినాథ్ అన్నదాన సేవాసమితి చేస్తున్న సేవలు అభినందనీయమని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. కేదారినాథ్ అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో సోన్ ప్రయాగులో నిర్వహించు అన్నదానం కార్యక్రమం బ్రోచర్ ను సంఘం సభ్యులతో కలిసి మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మధుసూదన్, రత్నాకర్ లు మాట్లాడుతూ కేదారినాథ్ దర్శనానికి వెళ్లే భక్తుల కోసం సోన్ ప్రయాగ వద్ద ఉదయం నుండి రాత్రి వరకు టిఫిన్, టి, భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. యాత్ర ఈనెల 24 నుండి ప్రారంభమవుతున్న సందర్భంగా ఈనెల 16న సోన్ ప్రయాగకు సరుకులను తీసుకువెళ్లే లారీకి స్థానిక శరబేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శివ కళ్యాణం నిర్వహించి మంత్రి జండా ఊపి లారీని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు శరభయ్య ,కాశీనాథం, రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వర్క్‌సైట్ పాఠశాలను సందర్శించిన అధికారులు



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని ఇటుకబట్టి ల వద్ద ఏర్పాటు చేసిన వర్క్ సైట్ పాఠశాలలను మంగళవారం జిల్లా సెక్టోరియల్ అధికారి భేతి భాస్కర్, జిల్లా సెక్టోరియల్ అధికారి రంగనాథ్ పరిశీలించారు. వలస వచ్చిన ఒరిస్సా రాష్ట్ర కార్మికుల బడి ఈడు పిల్లలను గుర్తించినట్లు తెలిపారు. 6నుండి 14 సంవత్సరాల వయస్సుగల పిల్లలకు చదువు చెప్పేలా వారి తల్లి తండ్రులకు సూచించారు. జిల్లెళ్లగడ్డలో జే ఎస్ కే బ్రిక్స్ 07, కోర్ట్ ఏరియా బ్రిక్స్ హుస్నాబాద్ 10, పందిళ్ళ బ్రిక్స్ 14 , గాంధీనగర్ బ్రిక్స్ 21, హుస్నాబాద్ కాశీనగర్ బ్రిక్స్ లో16 మంది విద్యార్థులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి టి దేశి రెడ్డి, సంజీవ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ జయంతికి లక్ష్మీ ఫౌండేషన్ విరాళం



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ప్రజ్ఞాపూర్‌లో జరిగే శ్రీ హనుమాన్ శోభ యాత్రకు తనవంతుగా రూ.20 వేలు విరాళాలు ఇస్తున్నట్టు లక్ష్మీ పౌండేషన్ వ్యవస్థాపకులు మూడో వార్డు కౌన్సిలర్ మార్కంటి వరలక్ష్మి కనకయ్య తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6 జరగబోయే హనుమాన్ జయంతి ఉత్సవాలకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. సామాజిక సేవలో తమ వంతు బాధ్యతగా తోటి వారికి సహాయం చేయడమే లక్ష్మీ ఫౌండేషన్ లక్ష్యన్నారు. ఇకముందు లక్ష్మీ ఫౌండేషన్ సేవలు సీఎం కేసీఆర్ నియోజకవర్గమైన గజ్వేల్ లో విస్తరిస్తాయని పేర్కొన్నారు. హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా ప్రజలకు, ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో మూడవ వార్డు అధ్యక్షులు శ్రీరామ్ మల్లేశం, కళ్యాణ్,రొట్టెల రవీందర్,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.


విశాఖవాణి చెరువును కాపాడండి



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

కాజీపల్లి గ్రామంలో గల విశాఖవాని చెరువు అక్రమణకు గురవుతున్నదని.. ఈ చెరువును ఆక్రమణల నుంచి కాపాడాలని గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. సర్వే నంబర్ 186,,188,189 గల ఈ చెరువులో సోమవారం కొందరు రియల్ వ్యాపారులు అక్రమంగా మట్టి పోసి మామిడి చెట్లను నాటారన్నారు. పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఒక గెస్ట్ హౌస్ నిర్మాణం చేశారని.. ఈ నిర్మాణాలు ఎలా జరిగాయో పాలకవర్గ సభ్యులమైన తమకు తెలియదరన్నారు. గతంలో ఇదే చెరువులో కొందరు మట్టిని నింపగా అప్పటి తాసిల్దార్‌కు గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో.. ఆ మట్టిని తొలగించి వేరే ప్రాంతానికి తరలించారన్నారు. అయితే నేడు మరల విశాఖవాని చెరువు కబ్జాకు గురవుతున్నదన్నారు. ఈ విషయమై తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో కలెక్టర్, ఆర్డిఓ, ఇరిగేషన్ జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు రాము, సురేష్, నర్సింగరావు, సమీర్, శీను,నరసింహ యాదవ్ పాల్గొన్నారు.

రేచీకటి యువకుడి అదృశ్యం



నవతెలంగాణ - ఝరాసంగం

రేచీకటి దృష్టిలోపం ఉన్న యువకుడు అదృశ్యమైన సంఘటన మండలంలోని ఎల్గోయి గ్రామంలో జరిగింది. ఝరాసంగం మండలం పరిధిలోని ఎల్గోయి గ్రామానికి చెందిన ఖదీర్ పాషా(24) ఈ నెల 3వ తేదీ మధ్యాహ్నం నుండి కనిపించకపోవడంతో తల్లిదండ్రులు చుట్టుపక్కల వెతికారు. బంధుమిత్రులకు ఫోన్ ద్వారా సమాచారం అందించినా ఎక్కడ సమాచారం అందకపోవడంతో తండ్రి యాదుల్ ఝరాసంగం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై రాజేందర్ రెడ్డి తెలిపారు. అదృశ్యమైన వ్యక్తి ఎక్కడైనా కనిపిస్తే తమను సంప్రదించాలని కోరారు. అదృశ్యమైన వ్యక్తికి పుట్టుక నుండి కళ్లు కనిపించవన్నారు. తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య.

నవతెలంగాణ -పాపన్నపేట


కుటుంబ కలహాలతో మద్యం మత్తులో చెరువులో దూకి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని యూసుఫ్ పేట గ్రామ ఊర చెరువు వద్ద మంగళవారం చోటు చేసుకుంది. ఎస్ఐ విజయ్‌కుమార్ కథనం ప్రకారం... ఆ గ్రామానికి చెందిన బత్తిని ప్రసాద్(38) కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గత కొన్ని రోజులుగా మద్యానికి బానిసగా మారి పని చేయకుండా ఖాళీగా ఉంటున్నాడు .దీంతో ఇదే విషయమై తరచూ భార్య భర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. సోమవారం రాత్రి ప్రసాద్ బాగా తాగి ఇంటికి వచ్చాడు. మద్యం మత్తులో ఇంట్లో గొడవ పడీ ఇంటి నుండి బయటకు వెళ్లాడు. అదే మత్తులో చెరువులోకి దిగాడు. నీట మునిగి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు చుట్టూ పక్కల వెతికారు. చివరికి చెరువు వద్ద వెతుకుతుండగా మంగళవారం తూము వద్ద ప్రసాద్ చెప్పులు, బట్టలు కనిపించాయి. చెరువులో గాలించగా ప్రసాద్ మృతదేహం లభ్యమైంది.

సీఎంఆర్‌ఎఫ్‌తో నిరుపేదలకు చేయూత

నవతెలంగాణ-పుల్కల్

నిరుపేదలకు సీఎంఆర్‌ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతున్నదని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. చౌటకూరు మండల కేంద్రానికి చెందిన యెశ్వంత్ కుమార్ కొన్ని రోజుల క్రితం అనారోగ్యానికి గురై మెరుగైన చికిత్స కోసం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందాడు. చికిత్స నిమిత్తం లక్షల రూపాయలు వెచ్చించారు. వారిది పేద కుటుంబం కావడంతో.. ప్రభుత్వం ద్వారా సీఎంఆర్‌ఎఫ్ కింద రూ. 2.50 లక్షలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన ఎల్‌ఓసి పత్రాన్ని ఆ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. దీంతో వారు ఎమ్మెల్యేకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. నిరుపేదలు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.





పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఉన్నతాధికారులు

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురంలో జరుగుతున్న పదో తరగతి పరీక్షలను ఉన్నతాధికారులు మంగళవారం పరిశీలించారు. రాష్ట్ర పదో తరగతి పరీక్షల అబ్జర్వర్ రాధా రెడ్డి, డీఈఓ విజయ తెల్లాపూర్ జడ్.పి.హెచ్.ఎస్, ఫాథర్ స్కూల్ ఏ, బీ మరియు పటాన్చెరు లోని గర్ల్స్ జెడ్ పి హెచ్ ఎస్, శ్రీ చైతన్య పాఠశాలల సెంటర్ లను సందర్శించి.. అక్కడ జరుగుతున్న పదో తరగతి పరీక్షలను పరిశీలించారు. అలాగే బెల్ టౌన్షిప్ లోని జ్యోతి విద్యాలయ పాఠశాలలో ఎస్ఎస్‌సి స్పాట్ వేల్యూషన్ కేంద్రాన్ని పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు విశ్వనాథ్ గుప్తా, మణిదీప్ప, ఎం ఈ ఓ లు జెమినీ కుమారి, రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.





నరేందర్‌రెడ్డి కుమార్తె జన్మదిన వేడుకల్లో సునీత లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-గుమ్మడిదల

మండల యువనేత, మాజీ ఉపసర్పంచ్ మూడు చింతల నరేందర్‌రెడ్డి చిన్న కుమార్తె ప్రతిక శ్రీ జన్మదిన వేడుకలను మంగళవారం స్వగృహంలో నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునితా లక్ష్మారెడ్డి హాజరై కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇలాంటి జన్మ దినోత్సవ వేడుకలు మరెన్నో జరుపుకోవాలని చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు ఆకుల ఆంజనేయులు, సరెడ్డి జైపాల్ రెడ్డి, ఎండి గౌస్, కవ్వం రవీందర్ రెడ్డి, కాలకంటి రాజిరెడ్డి, నిమ్మ సంతోష్ రెడ్డి, చిమ్ముల శ్రీనివాస్ రెడ్డి, కొత్త కృష్ణ, శ్రీకాంత్ చారి, మల్లేష్, కిరణ్ రెడ్డి, ముత్యం రెడ్డి, రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

భూమయ్య వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న చంద్రశేఖర్‌రెడ్డి



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

నారాయణఖేడ్ మండలంలోని అనంతసాగర్ గ్రామ ఆప్తుడు, సీనియర్ నాయకులు, మాజీ వార్డ్ సభ్యులు గడ్డం భూమయ్య మొదటి వర్ధంతి కార్యక్ర మంలో డీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం పాల్గొన్నారు. ఆయనతోపాటు పందరి రెడ్డి మాజీ ఎంపీటీసీ లక్ష్మీ సంతోష్ పిఎసిఎస్ చైర్మెన్ కంగ్టి లోకేష్ రెడ్డి, రాజు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు, శంకర్, సాయిలు, లింగయ్య, నాగయ్య, యేసయ్య, షామయ్య దశరత్, రమేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కట్టుదిట్టంగా పది పరీక్షలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలో రెండో రోజున పదో తరగతి హిందీ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించినట్టు మండల విద్యాధికారి మారుతి రాథోడ్ తెలిపారు. మండలంలోని మెటల్‌కుంటలో 116, హద్నూర్‌లో 131, న్యాల్ కల్‌లో 146 మంది మొత్తంగా 393 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. సెంటర్లలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా హద్నూర్ ఎస్సై వినయ్ కుమార్ పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. కాగా పరీక్షా కేంద్రాలను తహసిల్దార్ ఆంటోనీ, నాయబ్ తహసిల్దార్ విజయలక్ష్మి పర్యవేక్షించారు.

బీజేపీ బొల్లారం మున్సిపల్ అధ్యక్షుడిగా ఆనంద్ కృష్ణారెడ్డి



నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం

బీజేపీ బొల్లారం మున్సిపల్ నూతన అధ్యక్షుడిగా కొత్వాల్ ఆనంద్ కృష్ణారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నరేందర్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షనిగా ఎన్నికైన కొత్వాల్ ఆనంద కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. పార్టీ తనపై నమ్మకంతో అధ్యక్ష పదవి ఇచ్చినందుకు పార్టీ పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు. మరింత బాధ్యతతో పనిచేసి.. అందరిని కలుపుకొని పోయి పార్టీకి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం నాయకులు , కార్యకర్తలు,పెద్ద ఎత్తున తరలివచ్చి ఆనంద్ కృష్ణారెడ్డి కి అభినందనలు తెలియజేశారు.

వేసవిలో జీవాల కోసం జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-కొండాపూర్



ప్రస్తుత వేసవికాలంలో గ్రామీణ ప్రాంతాల్లో పాడి పశువులను సంరక్షించుకునేందుకు వాటి యజమానులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని వైశ్య వైద్యాధికారి సంతోష్ రెడ్డి, వీఎల్‌వో కే.వెంకటరమణారెడ్డి తెలిపారు. పాడిపశువులను ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు మాత్రమే మేతకు తీసుకెళ్లాలన్నారు. అనంతరం పాకలో లేదా చెట్ల కింద నీడన ఉండే విధంగా చూడాలన్నారు. పశువులు డిహైడ్రోజన్‌కు గురి కాకుండా పుష్కలంగా నీరు అందుబాటులో ఉంచాలన్నారు. ఎండ గాలులు తాకకుండా పశువుల పాక పై గడ్డి వేయడంతో పాటు పశువుల పాక చుట్టూ గోనె సంచులు కట్టి తరచు వాటిని నీళ్లతో తడపాలన్నారు. గొర్రెలు, మేకపిల్లలు పొదిగికి నీడ ఏర్పాటు చేసి తట్టల్లో నీరు ఉంచి.. ఆకుచిగురుల కొమ్మలను ఉంచాలన్నారు. ముఖ్యంగా 11గంటల నుండి 4 గంటల మధ్యలో ఉండే వేడి పాదానికి పశువులు జీవాలు గురి కాకుండా చూడాలన్నారు. వడ దెబ్బకు గురైన పశువులను జీవాలను నీడలో ఉంచి వాటి శరీరాలపై నీటితో తడిపి చల్లని ప్రదేశాలకు తీసుకెళ్లాలన్నారు.

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్

నవతెలంగాణ-కల్హేర్



మండల కేంద్రమైన నిజాంపేటలో గల పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని స్థానిక తహసిల్దార్ మధుసూదన్ చారి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పరీక్ష కేంద్రంలోని అన్ని రూములను తిరిగి చూశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతూ.. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు వంటి సరైన వసతులు కల్పించాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థులకు ఉపాధ్యాయ సిబ్బందికి ఎవరికైనా అనారోగ్య సమస్యలు ఏర్పడితే పరీక్ష కేంద్రం వద్ద అందుబాటులో ఉన్న వైద్య సిబ్బందిని సంప్రదిం చాలన్నారు. వెంటనే ప్రథమ చికిత్స అందించేలా చూడాలని ఆయన తెలిపారు.

మహనీయుల జయంతులను ఘనంగా జరపాలి



నవతెలంగాణ-హత్నూర

మహనీయుల శతజయంతి ఉత్సవాల నిర్వ హణ సమావేశం మండల పరిధిలోని దౌల్తాబాద్‌లో దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ.. మహనీయుల జయంతి ఉత్సవాలను కుల, మత వర్గ భేదం లేకుండా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింగ్ రాజ్, బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి శాంతి కుమార్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి కొత్తడి నర్సి ంలు, విద్య కమిటీ చైర్మన్ ఆనంద్ కుమార్, సాహసం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నగేష్, మండల కన్వీనర్ నవీన్ కుమార్, ఈశ్వర్, కృష్ణ, పాల్గొన్నారు.

సహచారుల మద్దతుతో మరిన్ని సేవా కార్యక్రమాలు

నవతెలంగాణ-సంగారెడ్డి



ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్ర పుట్టిన రోజు సందర్భంగా సోమవారం రాత్రి ఫోరమ్ నాయకులు ఆయనకు శాలువా కప్పి.. పూల మాల వేసి సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేయించి శ్రీధర్ మహేంద్రకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ.. ఆత్మీయ సహచార శ్రేయోభిలాషుల మద్దతుతో రానున్న రోజుల్లో మరిన్ని ప్రజా సమస్యలపై స్వచ్ఛంద సేవా సామాజిక కార్యక్రమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎద్దుమైలారం ఎంపీటీసి వడ్ల వరకుమార్, ఫోరమ్ ఉపాధ్యక్షులు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మహేష్ కుమార్, సహ కార్యదర్శి పాండు రంగం, కార్యవర్గ సభ్యులు సాయి వరాల, యువకులు ఆసిఫ్, ప్రమోద్, విష్ణు,సాయి కిరణ్, ఉత్తేజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలో పోషణ పక్షం నిర్వహించాలి

నవతెలంగాణ-జహీరాబాద్



వాడవాడలో పోషణ పక్షం నిర్వహించి.. ప్రతి ఒక్కరికి పౌష్టిక ఆహారం లభించే విధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ఐసీడీఎస్ జహీరాబాద్ వారి అధ్వర్యంలో మంగళవారం పోషణ పక్షం ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని ప్రతీ అంగన్వాడీ, గ్రామ స్థాయిలో పోషణ పక్షం కార్యక్రమాలు నిర్వహిస్తూ, పోషకాహార విలువలతో కూడిన ఆహార పదార్థాలు, చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలన్నారు. సమతుల్య ఆరోగ్యానికి చిరుధాన్యాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతీ ఒక్కరు మంచి ఆహారానికి దూరమవుతున్నారని.. ప్రస్తుత జీవితంలో చిరుధాన్యాల అవసరాన్ని వివరించడంతో పాటు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని కోరారు. బాలికల్లో రక్తహీనత లోపాన్ని నివారించడానికి ఆకుకూరలు, ఐరన్‌లా ఉపయోగపడతాయన్నారు. అనంతరం పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా బాలింత మహిళలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించి.. నూతన వస్త్రాలు, పౌష్టిక ఆహారాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మోహివుద్దిన్, పార్టీ సీనియర్ నాయకులు నామ రవి కిరణ్, ఇజ్రాయేల్ బాబీ, విఠల్ రెడ్డీ, సత్యం ముదిరాజ్, ఇంఛార్జి సీడీపీఓ సునీతభాయి, సూపర్వైజర్ అంజమ్మ, సీని యర్ అసిస్టెంట్ ప్రదీప్‌కుమార్, పవన్, జూనియర్ అసిస్టెంట్ శ్రీశైలం, నీరజ, సద్గుణ, విజయలక్ష్మి, రాధమ్మ, అనిత అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు అందజేత





నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని బుచినెల్లీ గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ క్రియాశీలక కార్యకర్త నాస్తి మని పవన్ ఇటీవల ప్రమాదంలో మృతి చెందాడు. కాగా మృతునికి సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీలు, పోస్టుమార్టం రిపోర్టులను బీఆర్‌ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ విభాగానికి ఎమ్మెల్యే మాణిక్‌రావు పంపించారు. దీంతో పార్టీ ఇన్సూరెన్స్ కింద రూ.2,00,000 మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన చెక్కును మంగళవారం రోజున బుచినేల్లి గ్రామానికి వెళ్లి నామిని నస్టి జగదేవి ఎమ్మెల్యే అందజేశారు. పార్టీలో ఉన్న ప్రతీ ఒక్క కార్యకర్తను కంటికి రెప్పాలే కాపాడుకుంటామన్నారు. అనంతరం అదే గ్రామానికి చెందిన సయ్యద్ సమిఉద్దిన్‌కి మంజూరైన రూ.12,000 విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు ఎంజీ రాములు యాదవ్, బీఆర్‌ఎస్ జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మొహిఉద్దిన్, ఎంపీటీసీ బస్వరజ్, మాజీ సర్పంచ్ అమిత్, హగ్గెల్లి సర్పంచ్ రాజు, నాయకులు ఇజ్రాయేల్ బాబీ, శ్రీనివాస్, సత్యం ముదిరాజ్, రత్నం, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. నిరుపేదలకు అండగా ప్రభుత్వం

పరిశ్రమ వద్దంటూ గ్రామస్తుల ఏకగ్రీవ తీర్మానం

వాటర్ ప్లాంట్ అని చెప్పి.. కెమికల్ పరిశ్రమను నిర్మిస్తున్నారని ఆగ్రహం

నవతెలంగాణ-హత్నూర



వాటర్ ప్లాంట్ అని చెప్పి, కాలుష్య కారక కెమికల్ ఫ్యాక్టరీని గ్రామ శివారులో నిర్మిస్తున్నారని.. ఈ కాలుష్య పరిశ్రమను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్మించొద్దంటూ వడ్డేపల్లి గ్రామ ప్రజలు సర్పంచ్ స్వరూప అధ్యక్షతన పాలకవర్గం ఆధ్వర్యంలో ఏకగ్రీవ నిర్మాణం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామ శివారులో గల సర్వేనంబర్ 529/AA1లో కంపెనీ వాటర్ ప్లాంట్ అని చెప్పి నిర్మాణాలు ప్రారంభించారన్నారు. అయితే గ్రామస్తులను మోసం చేస్తూ ఆ ప్రాంతంలో కాలుష్య పరిశ్రమ పావణా సురభి ల్యాబొరేటరీస్ అనే కెమికల్ ఫ్యాక్టరీ నిర్మిస్తున్నారని.. దాన్ని వ్యతిరేకిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేపట్టామన్నారు. ఈ కాలుష్య పరిశ్రమతో చుట్టుపక్కల ఉన్న పంట పొలాలు నాశనం అవుతాయని.. అండర్ గ్రౌండ్ నీరు కలుషితమై పంటలు పండని దయనీయ పరిస్థితులు ఏర్పడతాయన్నారు. బోర్ బావి నుంచి వచ్చే తాగునీరు కూడా కలుషితమై ప్రజలందరూ లివర్, గుండె సంబంధిత వ్యాధులకు గురవుతారని భయాందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే మండ లంలో అనేక కాలుష్య పరిశ్రమలతో ప్రజలు, రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే ఉన్నతాధికారులు రెవెన్యూ అధికారులు స్పందించి కాలుష్య పరిశ్రమను నిలిపివేయాలన్నారు. లేనియెడల గ్రామస్తుల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సురేష్ గౌడ్, పంచాయతీ పాలకవర్గం, గ్రామ పెద్దలు, రైతులు, రైతు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద జరిగే దొంగతనాలను అరికడదాం

- అనుమానస్పద వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వండి
- అందోల్ మండల విద్యుత్ ఏఈ శ్రీనివాస్

నవతెలంగాణ-జోగిపేట

వ్యవసాయ బోర్ల కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫర్‌ల వద్ద తరుచూ దొంగతనాలు జరుగుతు న్నాయని.. దీంతో విద్యుత్ సరఫరాలో తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అందోల్ మండల విద్యుత్ ఏఈ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం జోగిపేటలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గత రెండు, మూడు నెలల నుంచి మండలంలోని కన్‌సాన్‌పల్లి, ఎర్రారం, పోతిరెడ్డిపల్లి, సంగుపేటతో పాటు ఇతరత్రా గ్రామాల పరిధిలో వ్యవసాయ బోరు బావులకు విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్‌ఫర్మర్‌లోని కాయిల్స్, ఆయిల్‌లను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్తున్నారన్నారు. దీంతో పక్కన ఉన్న ట్రాన్స్ఫుర్మర్ పైనా ఇవ్వడం వలన లోడ్ ఎక్కువై ట్రాన్స్‌ఫార్మర్‌లు కాలిపోతున్నాయని, తద్వారా రైతులు సాగుచేస్తున్న పంటలు ఎండిపోతున్నా యన్నారు. కాలిన ట్రాన్స్‌ఫర్మర్‌ల స్థానంలో కొత్తవాటిని, కానీ మరమ్మత్తు చేసి ఏర్పాటు చేసేందుకు డిపార్టుమెంట్ ద్వారా సమయం పడుతున్నదన్నారు. కాబట్టి ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద దొంగతనాలు జరుగకుండా ఉండేందుకు ప్రతిఒక్కరూ బాధ్యత తీసుకొవాలన్నారు. వ్యవసాయ క్షేత్రాల పరిసర ప్రాంతాల్లో కొత్త వ్యక్తులు, అనుమానస్పద వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే వెంటనే పోలీసులకు, విద్యుత్ అధికారులకు సవ మాచారం ఇవ్వాలన్నారు. రైతులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు సహకరించాలని విజ్ఞప్తి చేశా రు. డిపార్టుమెంట్ తరపున సాధ్యమైనంత వరకు విద్యుత్‌లో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకుంటామని భరోసానిచ్చారు.

ఎల్లమ్మ నాటకం కోసం జెడ్పీటీసీ ఆర్థిక సాయం

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండలంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జీవిత చరిత్ర నాటకం కోసం రూ.15,000 ఆర్థిక సాయాన్ని న్యాల్‌కల్ జెడ్పీటీసీ స్వప్నభాస్కర్ మంగళవారం అందజేశారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గ్రామ పెద్దలు నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ జీవిత చరిత్ర నాటకం కోసం తనవంతు సాయం చేసినట్టు జెడ్పీటీసీ తెలిపారు. కులమతాలకతీతంగా అన్ని వర్గాల వారు కలిసిమెలిసి ఈ నాటకాన్ని నిర్వహిస్తున్నారన్నారు. అదేవిధంగా దాదాపు 3 నెలల నుంచి నాటకంలోని పాత్రలు, సన్నివేశాలు ఎంతో కష్టపడి నేర్చుకుని ప్రదర్శించే కళాకారులందరికి అభినందనలు తెలిపారు. మాజీ సర్పంచ్ శ్రీనివాస్, నిర్వా హకులు గొల్ల నర్సిములు, ఈశ్వరప్ప, రిపోర్టర్ సిద్దన్న, వార్డ్ మెంబర్స్ బస్వరాజ్, నర్సిములు, స్కూల్ కమిటీ చైర్మెన్ బస్వరాజు, ప్రవీణ్,శివన్న, అశోక్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నా పత్రాల లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రశ్నా పత్రాల లీకేజీ కేసును సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, సీబీఐకి కేసు అప్పజెప్పాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణం నాయిని ఈశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బీఎస్పీ సంగారెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు వినోద్ కుమార్ అధ్యక్షతన సంగారెడ్డిలోని నటంరాజ్ థియేటర్ పక్కన 48 గంటల నిరసన దీక్ష నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈశ్వర్ పాల్గొని మాట్లాడారు. 36 లక్షల నిరుద్యోగుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్న పత్రాల లీకేజీ కేసును సిట్టింగ్ జడ్జితో విచా రణ జరిపించాలని డిమాండ్ చేశారు. సీబీఐకి కేసు అప్ప జెప్పి సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. చైర్మన్ జనార్ధన్ రెడ్డి హయాంలో జరిగిన పరీక్షలు అన్ని రద్దు చేయలన్నారు. టీఎస్‌పిఎస్‌సి కార్యవర్గాన్ని రద్దు చేయాల న్నారు. తెలంగాణ నిరుద్యోగులకు ఆత్మ స్థైర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఏ నటరాజ్, జిల్లా ఇన్‌ఛార్జ్‌లు డప్పు, ప్రేమ్ కుమార్, నిరుడి జగదీశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఇక్బాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిపల్లి బాలయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఈశ్వర్, జిల్లా కోశాధికారి జనార్ధన్, జిల్లా కార్యదర్శులు పెంటన్న, జిల్లా మహిళా కన్వీనర్ పల్లవి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-సదాశివపేట



పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని మాజీ ఎమ్మెల్యే, చేనేత అభివృద్ధి సంస్థ చైర్మెన్ చింతా ప్రభాకర్ అన్నారు. మంగళవారం సదాశివపేట పట్టణంలోని దుర్గా ఫంక్షన్‌హాల్‌లో పట్టణ, మండలానికి చెందిన లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ ముఖ్య లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోంట యాదమ్మ తాసిల్దార్ మనోహర్ చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, డిప్యూటీ ఎమ్మార్వో వీరేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రస్తుత కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, కౌన్సిలర్‌లు,కో ఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పర్యటన నిమిత్తం పనుల పర్యవేక్షణ



నవతెలంగాణ-సదాశివపేట

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి ఈనెల 6న మంత్రి హరీశ్‌రావు సదాశివపేట పట్టణానికి విచ్చేస్తున్న నేపథ్యంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్ మున్సిపల్ అధికారులతో కలిసి అభివృద్ధి పనులకు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సదాశివపేట పట్టణ మున్సిపాల్టీకి సీఎం కేసీఆర్ రూ.25కోట్లు కేటాయించారని.. దంతో బస్తీ దవాఖాన, మినీ ట్యాంక్‌బండ్, గురునగర్ కాలనీలో పార్క్ తదితర అభివృద్ధి పనులను చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ పనులకు శంకుస్థాపన చేయడానికి 6న మంత్రి వస్తున్నారన్నారు. మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతగోపాల్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, సంగారెడ్డి నియోజకవర్గ పీఎంఆర్ ఫౌండేషన్ చైర్మెన్ పులిమామిడి రాజన్న, మున్సిపల్ కౌన్సిలర్ విశ్వనాథం, శ్రీశైలం, వీరేశం, పట్టణ యూత్ ప్రెసిడెంట్ ప్రేమ్‌కుమార్ తదితరలు పాల్గొన్నారు.

నిరుపేదలకు సంజీవనిగా ఎల్‌ఓసి

నవతెలంగాణ-మెదక్‌డెస్క్



నిరుపేదలకు ఎల్‌ఓసి ఓ సంజీవని లాంటిదని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. ఖేడ్ మండలంలోని అనంత సాగర్ గ్రామానికి చెందిన దుర్గయ్య కుమారుడు సాయిలు అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా వారికి అత్యవసర ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.1,25,000 మంజూరయ్యాయి. ఇందుకు సంబందించిన ఎల్‌ఓసీని ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, పార్టీ మండల ఉపాధ్యక్షులు జుర్రు నర్సింలు, బీఆర్‌ఎస్‌వీ నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి సైనికులు..

నవతెలంగాణ-మెదక్‌డెస్క్



కార్యకర్తలే పార్టీకి సైనికులు అని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మంగళవారం అన్నారు. నారాయణఖేడ్ మండలంలోని జుజాల్పూర్‌లో గల హెచ్‌ఆర్ ప్యాలస్ ఫంక్షన్ హాల్లో మంగళవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. కేసీఆర్ విజన్‌ను, తెలంగాణ సంక్షేమ పథకాలను దేశంలోని అన్ని ప్రాంతాల వారు కోరు కుంటున్నారన్నారు. ఉద్యమ పార్టీకి ప్రజలు రెండు సార్లు అధికారం అప్పగించారని.. మూడోమారు కూడా గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు గ్రామాల్లో వివరించాలన్నారు. బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధి వివరిస్తూ ఎన్నికలకు వెళ్లాలన్నారు. బీఆర్‌ఎస్‌ను చూసి బీజేపీలో భయం మొదలైందని.. అందుకే మంత్రుల నుంచి ఎంపీల వరకు అందరిపై ఈడీ, సీబీఐ దాడుల పర్వం కొనసాగి స్తున్నదన్నారు. తెలంగాణలో వచ్చేది మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతుబంధు సమితి డైరెక్టర్ మారుతి, మండల ఎంపీపీ కొంగరి జయశ్రీ మోహన్ రెడ్డి, జెడ్పీటీసీ తనయులు నాగేందర్, పార్టీ మండలాధ్యక్షుడు విట్టల్ రావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మన ఊరి-మనబడి కింద పలు నిర్మాణాలకు భూమిపూజ



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

నారాయణఖేడ్ మండలంలోని గంగాపూర్ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మన ఊరి-మనబడి కార్యక్రమంలో భాగంగా రూ.28 లక్షలతో నిర్మించిన పలు నిర్మాణాలకు ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన ఊరి మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల దిశా దశ మారుతున్నదన్నారు. గ్రామంలో ఎస్‌డిఎస్ రూ.15 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు మరియు రూ.5 లక్షలతో నిర్మించనున్న పార్మేషన్ రోడ్డు నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, ఎంపీటీసీ అశోక్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, పీఏసీఎస్ చైర్మెన్ నర్సింహా రెడ్డి, మాజీ సర్పంచ్ నారాయణ, గ్రామ పార్టీ సీనియర్ నాయకులు ధర్మ రెడ్డి, నర్సింహా రెడ్డి, మధు, బీఆర్‌ఎస్‌వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ ఆంథోనీస్‌లో గ్రాడ్యుయేషన్ సెర్మనీ

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి శాంతినగర్ గల సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో మంగళవారం ప్రీ ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ సెర్మనీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుస్తకరచయిత, గోల్డెన్ బుక్ అవార్డు గ్రహీత, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ డా.శ్రీవేణి హాజరై.. సరస్వతీ మాత చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతీ విద్యార్థి తమదైన ప్రతిభను కలిగి ఉంటాడని.. దాన్నీ మనం గుర్తించి, ప్రోత్సాహించడం వల్ల వారు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను చేరుకోగలరన్నారు. అకాడమిక్ డైరెక్టర్ ఈ.విజయ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. పిల్లలకు, తల్లిదండ్రులు ఇవ్వగలిగే అతి ముఖ్యమైన బహుమానం విలువలతో కూడిన విద్యనే అన్నారు. 'దొరలు దోచలేరు.. దొంగలెత్తుకపోరు.. భ్రాతృజనము వచ్చి పంచు కోరు' అన్నట్టు ఈ లోకంలో విద్యకు సాటియైన ధనం మరొకటిలేదన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఈ.కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రీ-ప్రైమరీ విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న విద్యార్థులను అభినందించారు. అనంతరం ప్రీ-ప్రైమరీ విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకుని.. ప్రైమరీలోకి అడుగు పెడుతున్న విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్‌లను ఇచ్చి ప్రోత్సహించారు. అకాడమిక్ మరియు స్పోర్ట్స్ ఇతర రంగాల్లో మెరుగైన ప్రదర్శన చూపిన విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆంథో నీస్ విద్యా సంస్థల అధినేత ఈ.సలోమోన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఈ.అరుణా రెడ్డి, అడ్మినిస్ట్రేషన్ హెడ్ ఈ.జయబాల రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

జీవన నైపుణ్యాల పై ఆతిథ్య ఉపన్యాసం



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'లెఫ్ట్ స్కిల్స్ - క్యాంపస్ టు కెరీర్ ట్రాన్సిషన్' అనే అంశంపై మంగళవారం ఆతిథ్య ఉపన్యాసం నిర్వహించారు. నైపుణ్య సంస్కృతి వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వహణాధికారి సుబ్బారావు ముక్కవిల్లి మాట్లాడుతు విజయవంతమైన ప్రయాణంలో సాఫ్ట్ స్కిల్స్ ప్రాముఖ్యత, జీవితం ప్రాథమిక ఉద్దేశం వంటి వాటిని వివరించారు. విజయాన్ని చేరుకోవడానికి గ్రోత్ ఎనేబుల్స్ అవసరాన్ని కూడా ఆయన నొక్కిచెప్పారు. విజయవంతమైన జీవితాన్ని గడపడానికి మన తెలివితేటలు, ఎమోషనల్ కోషెంట్, స్కిల్ కోషెంట్, డిజిటల్, డేటా కోషెంట్లను మెరు గుపరచుకోవాల్సిన అవసరాన్ని ఆయన పునరుద్ఘాటించారు. అనంతరం విద్యార్థులు సంధించిన పలు ప్రశ్నలకు ఆయన జవాబులిచ్చారు. తొలుత స్కూల్ ఆఫ్ ఫార్మసీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.శ్రావ్య అతిథిని స్వాగతించగా, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ అతిథిని సత్కరించారు.

కాంగ్రెస్ పార్టీ ఆత్మగౌరవ పాదయాత్ర



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

కాంగ్రెస్ ఆత్మగౌరవ యాత్రలో భాగంగా దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేగుంట మండలం బోనాల గ్రామంలో మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎస్సీ వాడా, పిట్టలవాడ సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంతకుముందు మాజీ మంత్రి, దివంగత ముత్యం రెడ్డి పాలనలో ఎంత అభివృద్ధి జరిగిందో, తిరిగి మళ్ళీ అలాగే అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనుల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాశ బోయిన శ్రీనివాస్, వడ్ల నవీన్, స్టాలిన్ నర్సింలు, కర్నే సంతోష్ ,జుర్రు సంతోష్, ఆది నాగరాజు, బ్యాగరి శంకరయ్య ,ఫిషర్మెన్ వెంకట్, కొండి శీను, అన్నం మంజనేయులు, ఫకీర్, తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలను సందర్శించిన డీఆర్డీఓ



నవతెలంగాణ - నిజాంపేట

మండల పరిధిలోని రజాక్ పల్లి, తిప్పనగుల్ల, కల్వకుంట, బచ్చురాజుపల్లి, నందిగామ గ్రామాల్లోని నర్సరీలను మెదక్ జిల్లా డిఆర్డిఓ శ్రీనివాస్ మంగళవారం సందర్శించారు. నందిగామ నర్సరీ మెయింటెనెన్స్ బాగుందని గ్రామపంచాయతీ సెక్రటరీ అరిఫ్ హుస్సేన్, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రేమలతని ప్రశంసిం చారు. వన సేవకుడు లచ్చయ్యను శాలువాతో సన్మానించారు. అనంతరం నిజాంపేట మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులతో, టీఎలతో మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపడీఓ రాజేందర్, ఏపీఓ శ్రీనివాస్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు టిఏలు తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవానికి పుస్తె మెట్టెలు అందజేత

నవతెలంగాణ-నర్సాపూర్

మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవానికి మంగళవారం శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ సర్పంచి కృష్ణ, నాయకులు పిల్లి మారుతి, పెద్దపులి శంకర్, గొల్ల శ్రీశైలం, పెద్దపులి మహేష్ ఉన్నారు.



అందోల్ మండల ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశం

నవతెలంగాణ-జోగిపేట

పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహణ కోసం ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అదేశానుసారం మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో అందోలు మండలం పార్టీ ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రవమంలో పార్టీ పరిశీలకులు రాహుల్ కిరణ్, నరేందర్, డిబి నాగభూషణంలు మాట్లాడుతూ.. పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. నాయకులు, కార్యకర్తలకు, ఎలాంటి మనస్పర్థలు లేకుండా ఎలాంటి విభేదాలు లేకుండా కలిసి కట్టుగా పనిచేసి.. ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మెన్లు పి. నారాయణ, ఎంపీపీ బాలయ్య, వైస్ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు లింగాగౌడ్, జగన్ మోహన్ రెడ్డి, మాణిక్ రెడ్డి, వర్కల అశోక్, ప్రవీణ్ రెడ్డి, అనిల్ రెడ్డి, మొగలయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గుడ్ ఫ్రైడే సందర్భంగా బట్టలు పంపిణీ

నవతెలంగాణ -సదాశివపేట

ఈస్టర్ పండుగను పరస్కరించుకుని.. నందికంది ఉప సర్పంచ్ నల్లోల్ల సునీల్ కుమార్ గుడ్ ఫ్రైడే సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన 50 మంది మంది పాస్టర్లకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. సకాలంలో వర్షాలు పడి పంటలు పండి ప్రజలందరూ ఆయురా రోగ్యాలతో ఉండాలని ఆ యేసు ప్రభువును కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఉప సర్పంచ్ రాజేందర్,బాబు,సంజీవరావు, సంఘం పెద్దలు పాల్గొన్నారు.



చికిత్స పొందుతూ యాచకురాలు మృతి

నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపాలిటీ బీరంగూడ శివాలయం ప్రాంగణంలో ఓ యాచకురాలు స్పృహ తప్పి పడిపోవడంతో స్థానికులు 108కి ఫోన్ చేసి ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె మంగళవారం మృతి చెందింది. ఈ ఘటనపై అమీన్ పూర్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. యాచకురాలి పేరు విజయశ్రీ అని గత సంవత్సరం నుంచి ఆలయ ప్రాంగణంలో యాచకు రాలీగా జీవనం కొనసాగిస్తుందని మిగతా వివరాలు తెలియ రాలేదన్నారు. ప్రస్తుతం యాచకురాలి మృతదేహం పటాన్చెరువు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ గదిలో భద్రపరిచినట్లు తెలిపారు. యాచకురాలికి సంబంధించిన బంధువులు ఎవరైనా గుర్తుపట్టిన ఈమె చిరునామా గురించి తెలిసిన 9100452333, 8712581506 అమీన్ పూర్ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలన్నారు.



ఛలో ఢిల్లీకి తరలిన రాజయ్య బృందం

మోడీ ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేడు (బుధవారం) నిర్వహించ తలపెట్టిన చలో ఢిల్లీ మహాధర్నకు సీఐటీయూ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య బృందం బయలుదేరి వెళ్ళింది.

నవతెలంగాణ-జిన్నారం

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-వెల్దుర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. మాసాయిపేట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణంలో సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, జెడ్పిటిసి రమేష్ గౌడ్ వైద్య సిబ్బందితో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. దూరపు చూపు, దగ్గరచూపు ఉన్న వారికి కళ్లద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు చేయడమే కాకుండా.. అవసరమైన వారికి కండ్లద్దాలు, మందులు కూడా అందజేస్తారన్నారు. అంతేకాకుండా కండ్లద్దాలను కూడా ఉచితంగా ఇస్తారన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదల కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. కాబట్టి 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మాసాయిపేట మండ లానికి చెందిన లబ్దిదారులు ముగ్గురికి కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నవనీత శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగరాజు, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, తహసీల్దార్ మాలతి, ఎంపీడీవో వెంకటలక్ష్మి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

వికలాంగులకు ఉచిత బస్ పాసుల పంపిణీ



నవతెలంగాణ-కొల్చారం

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వికలాంగులకు రాయితీతో కూడిన ఉచిత బస్ పాసులను అందిస్తున్నదని ఈ అవకాశాన్ని వికలాంగులు సద్వినియోగపర్చుకోవాలని మెదక్ ఆర్టీసీ డీఎం రవిచందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కొల్చారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆర్టీసీ సౌజన్యంతో వికలాంగులకు బస్ పాసుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా అంసానిపల్లి, వరిగుంతం, పోతంశెట్టి పల్లి, అప్పాజిపల్లి, కొల్చారం గ్రామాల వికలాంగులు ఉదయం 10 గంటలకు ఉచిత బస్ పాస్ లను పొందుట కొరకు ఆధార్ కార్డు జిరాక్స్, సదరన్ సర్టిఫికెట్ జిరాక్స్, రెండు పాస్ ఫోటోలు, రూ.50 లు ఫీజు తీసుకొని కొల్చారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో అధికారులకు అందజేయాలన్నారు. దీంతో ఉచిత బస్ పాస్ ను పొందవచ్చునన్నారు. కావున మండలంలోని వికలాంగులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సంగమేశ్వర్ (కండక్టర్), చింతల యాదగిరి, వడ్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వృత్తిని కాపాడుకుంటూ రాజకీయంగా ఎదగాలి



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

కుల వృత్తిని కాపాడుకుంటూ రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని మెదక్ మున్సిపల్ వైస్ చైర్మెన్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ గౌడ్ అన్నారు. మండల కేంద్రమైన కౌడిపల్లిలో గౌడ సంఘం నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద తెలంగాణ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రం కృష్ణగౌడ్ అధ్యక్షతన మంగళ వారం మండల కమిటీ కార్యవర్గ ఎన్నిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మల్లికార్జున్ గౌడ్, సంఘం అధ్యక్షులు అశోక్ గౌడ్, ముఖ్య నాయకులు కృష్ణ గౌడ్, శేఖర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ.. పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా గౌడ కుల సమస్యల పట్ల ఐక్యతతోనే పోరాటం చేయాలన్నారు. గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు తెలంగాణ గౌడ సంఘం కమిటీలు ఏర్పాటు చేసుకొని.. గౌడ కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అనంతరం తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు దుర్గాప్ప అశోక్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ గౌడ కుటుంబీకులు తమ పిల్లలను ఉన్నత విద్యలు చదివిపించాలని.. అందుకు గౌడ సంక్షేమ వసతి గృహాలు హైదరాబాద్‌లో ఉన్నాయని.. వాటిని గ్రామీణ పేద గౌడ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నూతన కార్యవర్గంలోకి విచ్చేసిన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు కౌడిపల్లి గౌడ సంఘం తరపున జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రం కృష్ణ గౌడ్ శాలువాలను కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం తెలంగాణ గౌడ సంఘం కౌడిపల్లి శాఖ కార్యవర్గం, యూత్ కార్యవర్గం సభ్యులను ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కౌడిపల్లి మండల తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులుగా సంతోష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా ఎస్ లింగం గౌడ్, పి సత్య గౌడ్ ప్రధాన కార్యదర్శిగా చంద్రం సుభాష్ గౌడ్, జి వెంకటేష్ గౌడ్, కార్యదర్శులుగా అశోక్ గౌడ్, కె రాయగిరి గౌడ్, ప్రభాకర్ గౌడ్, పి నర్సాగౌడ్‌తో పాటు కోశాధికారి, ప్రచార కార్యదర్శులు, సభ్యులు తదితరులను ఎన్నుకున్నారు. అలాగే తెలంగాణ గౌడ సంఘం కౌడిపల్లి శాఖ నూతన యూత్ కార్యవర్గం అధ్యక్షులుగా ఎస్ కిరణ్ గౌడ్, ఉపాధ్యక్షులుగా బక్క మధు గౌడ్, బి దశరథ్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఎం నాగరాజ్ గౌడ్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి గౌడ సంఘ పెద్దలు యాద గౌడ్, పెంట గౌడ్, శంకర్ గౌడ్, చంద్రం పోతా గౌడ్, చంద్రమ్ వెంకటేష్ గౌడ్, ఆయా గ్రామాల నుండి విచ్చేసిన గౌడ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న తిరుపతిరెడ్డి



నవతెలంగాణ-హవేలీఘనపూర్

మండలంలోని రాజ్‌పేట గ్రామంలో మంగళవారం జరిగిన రేణుకా ఎల్లమ్మ దేవస్థాన వార్షికోత్సవ కార్యక్రమంలో మెదక్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామలల్లో దేవలయాలు అభివృద్ధి చెందటంతో ప్రజలలో దైవచింతన పెరుగుతుందన్నారు. రేణుక ఎల్లమ్మ తల్లి దయత్లో గ్రామాల్లో ప్రజలు సుఖసంతోషాలతో ఉంటూ పాడి పంట సమృద్ధిగా పండాలన్నారు. దేవాలయ అభివృద్ధికి తనవంతు సాయంగా రూ.10 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ నాయకులు మామిళ్ల ఆంజనేయులు, మండల అధ్యక్షులు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరిమల్లె శ్రీనివాస్, గూడూరి ఆంజనేయులు గౌడ్, మహేందర్ రెడ్డి, రామారావు, యదగౌడ్, రాములు, బీమా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యం కోసమే ఆరోగ్య మహిళా



నవతెలంగాణ-తూప్రాన్‌రూరల్/మనోహరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్య మహిళ కార్యక్రమం ప్రతీ మంగళవారం నిర్వహించనున్నట్టు మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణమూర్తి తెలిపారు. మంగళవారం మనోహరాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెదక్ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఆరోగ్య మహిళా కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా మహిళలకు 36 రకాల సమస్యలను ప్రతి మంగళ వారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉచితంగా పరీక్షిస్తారన్నారు. మెదక్ జిల్లాల్లో పైలట్ ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద ఆరు మండలాలను ఎంపిక చేశారన్నారు. అవి 1.మనోహరబాద్, 2. తూప్రాన్ 3.వెల్దుర్తి, 4.శివంపేట్, 5.అల్లాదూర్, 6.శంకరంపేట (ఏ).. ఈ ఆరు మండలాల్లో ఆరోగ్య సిబ్బంది మరియు ఐసిడిఎస్ ఆశ వర్కర్లు, ఐకెపి సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమం చేపడుతా రన్నారు. ఈ ఆరు మండలాల పరిధిలోని గ్రామాలలో కొంతమందిని గుర్తించి ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తారన్నారు. దాంతో పాటు ఐసిడిఎస్ సెర్ప్ సిబ్బంది.. 35 ఏండ్లు దాటిన ప్రతి మహిళను గుర్తించి.. ప్రతి గ్రామం నుంచి 5 లేదా పదిమంది టార్గెట్ చేసుకొని ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి రెడ్డితో పాటు మెడికల్ ఆఫీసర్, వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు గ్రామైక సంఘం లీడర్లు హాజరయ్యారు

విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

పదో తరగతి పరీక్షల నిర్వహణలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విఫలమయ్యారని.. ఆమె వెంటనే రాజీనామా చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు టప్ప భానుచందర్ డిమాండ్ చేశా రు. ఈ సందర్భంగా చేగుంటలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టీఎస్పీఎస్సీ పేపర్ లీకు ఘటన మరువక ముందే ఈ ఘట న జరగడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. సోమ వారం జరిగిన పదో తరగతి పరీక్షల మొదటి రోజే తెలుగు పేపర్ వికారాబాద్ జిల్లా తాండూరులో వాట్సాప్ గ్రూపులో బహిర్గతం అవడం.. తెలంగాణలో విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలో నెట్టే ప్రయత్నమేనన్నారు. పరీక్షల నిర్వహణలో ఎస్ఎస్సి బోర్డు విఫలమైందని, అధికారులు, ప్రభు త్వం ఎందుకు నిద్ర పోతున్నాయని ప్రశ్నించారు. ఇంత జరిగి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళనలో ఉంటే.. ముఖ్యమంత్రి ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. ఈ పేపర్ లీకేజీలపై సమగ్ర విచారణ జరిపించాలని.. రానున్న రోజుల్లో ఇటువంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బహుజన బిడ్డల జీవితాలతో ఆడుకుంటే ఉపేక్షించబోమన్నారు.

రేణుకా మాత ప్రథమ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే



నవతెలంగాణ-వెల్దుర్తి

మాసాయిపేట మండల కేంద్రంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠించి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా.. మంగళవారం ప్రథమ వార్షికోత్సవాన్ని గౌడ కులస్తుల ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి హాజరై మొక్కలు తీర్చుకున్నారు. ఆలయంలో కొలువైన రేణుక ఎల్లమ్మ మాతకు ప్రత్యేక పూజలు, అభిషేక హోమం, బోనాలు, ఊరేగింపు వంటి కార్యక్రమాలు వైభవంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రథమ వార్షికోత్సవం ఇంత ఘనంగా జరుపుకోవడం ఎంతో సంతోషకరన్నారు. ఇలాంటి వార్షికోత్సవాలను మాసాయి పేట గౌడ కులస్తులు ప్రతీ సంవత్సరం సుఖశాంతులతో జరుపుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. అమ్మవారు అందరిని చల్లగా చూసి.. వర్షాలు సమృద్ధిగా కురిపించాలని, పాడి పంటలు సమృద్ధిగా ఉండి ఇంటిల్లిపాదులు సుఖస ంతోషాలతో ఉండే విధంగా చూడాలని కోరుకున్నట్టు చెపా ్పరు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, జెడ్పిటిసి రమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సిద్ధిరాం గౌడ్, ఎంపిటిసి నవనీత శ్రీనివాస్, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, ఉపస ర్పంచి నాగరాజు, మాజీ సర్పంచ్ నాగరాజు, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

ప్రగతి పథంలో పల్లెలు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ.5.8కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతీ పల్లెను ప్రగతి పథంలో ముందుకు తీసుకుని వెళ్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.పటాన్ చెరు మండల పరిధిలోని ముత్తంగి, ఇస్నాపూర్ చిట్కుల్, రుద్రారం, లక్డారం, ఘనాపూర్, పాటి, కర్దనూర్, నందిగామ గ్రామాల్లో రూ.5 కోట్ల 8 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సిసి రోడ్లను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం నూతన రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోనే మొట మొదటిసారిగా ప్రవేశపెట్టిన పల్లె ప్రగతి పథకం గ్రామాల రూప రేఖలను మార్చిందన్నారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, అంతర్గత డ్రైనేజీలు, వీధి దీపాలు, నర్సరీలు, వైకుంఠ ధామాలు, డంపింగ్ యార్డులు, ట్రాక్టర్లు అందించడం జరిగిందని తెలిపారు. పరిశుభ్రత పచ్చదనానికి పెద్ద పీట వేస్తూ పెద్ద ఎత్తున మొక్కల పెంపకం చేపడుతున్నట్టు తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి రక్షిత మంచి నీరు అందిస్తూ తాగునీటి కొరతను అధిగమించడం జరిగిందని తెలిపారు. 24 గంటల పాటు నాణ్యమైన కరెంటును అందిస్తూ ప్రగతి పథంలో ముందుకు తీసుకొని వెళుతున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు, ఎంపీడీవో బన్సీలాల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీరాంజనేయ క్షేత్రంలో 25వ వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-తూప్రాన్‌రూరల్/మనోహరాబాద్

తెలంగాణ రాష్ట్రంలోనే రెండో కొండగట్టు అంజన్న క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన మెదక్ జిల్లా తూప్రాన్ వీరాంజనేయ స్వామి ఆలయం 25 వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. హనుమాన్ మాలా ధారణ గురుస్వామి వీరాంజనేయ స్వామి ఆలయ పూజారి, పురోహితులు శలక ఆత్రేయ శర్మ మాట్లాడుతూ.. ఇక్కడ దేవాలయం స్థల మహాత్యం గొప్పదని 4 మంగళ వారం నుంచి ఆరు గురువారం వరకు విశేష పూజలు నిర్వహిస్తారన్నారు. ఈ ఆలయం దగ్గర ప్రకృతి రమణీయమైన గుట్టలు, చెరువులో నీరు, పక్కకు పచ్చని పంట పొలాలు, ఈ ప్రశాంత వాతావరణంలో మనసంతా రంజింపజేస్తుందన్నారు. పక్కన బైపాస్ రోడ్ జాతీయ రహదారి44 ఉంటుందని.. దశాబ్దాల జీవన సమరంలో అలసి పొలసిన వారికి ఆలంబన ఇచ్చే ఆధ్యాత్మిక క్షేతంగా ఇది ప్రసిద్ధి చెందిందన్నారు. అందరి సహాయ సహకారాలతో గత 30 ఏండ్ల నుంచి హనుమత్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. నాలుగున మంగళవారం శోభకృత్నామన యిర చైత్రం త్రయోదశి రోజున గణపతి పూజ, పుణ్యాహవాచనం, సీతారామచంద్రుల వారికి పంచామృతమ గంగ అభిషేకాలు, లాంటి పూజా విధానాలు ఉంటాయన్నారు. అలాగే ఐదున ఆరున ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయన్నారు. అనంతరం మచ్చ యాదగిరి, గురుస్వామి మాట్లాడుతూ.. ఉదయం 9 గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు జరుగుతాయన్నారు. ఆరోజు చైత్ర పౌర్ణమి విశేషమైన రోజు అని భక్తులు అధిక సంఖ్యలో సత్యనారాయణ స్వామి వ్రతములో పాల్గొనాలన్నారు. గురు స్వాములు మచ్చ యదగిరి, గడ్డం ప్రశాంత్ కుమార్, మల్లి ఖర్జున్, రెపల్లే యాదగిరి, శేఖర్, నవీన్ , హరీష్ ,కొడిప్యాక వెంకటేష్ గుప్తా, లక్ష్మన్, అజయ్, రాజు, చంద్రం, వైఫై నవీన్, నాగరాజు, నరేశ్ పటేల్, వేద పండితులు హన్మన్ మాల ధారణ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

మట్టి రోడ్డును పునరుద్ధరించాలి



నవతెలంగాణ-హత్నూర

మండలంలోని ముచ్చర్ల, నర్సాపూర్ మండలంలోని ఎల్లాపూర్ గ్రామాల మధ్య రాకపోకలకు వీలుగా ఉండే సర్వే 98లో గల మట్టి రోడ్డును కొందరు వ్యక్తులు తమ స్వలాభం కోసం రెవెన్యూ అధికారులను తప్పుదోవ పట్టించి వారితోనే మట్టిని ధ్వంసం చేయించారు. అందరికీ ఆమోదయోగ్యంగా ఉన్న మట్టి రోడ్డును పునరుద్ధరించడంతోపాటు గ్రామస్తుల సమక్షంలో తగు విచారణ చేసి న్యాయం చేయాలని కోరుతూ.. ముచ్చర్ల గ్రామస్తులు రైతులు సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దౌల్తాబాద్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గ్రామస్తులు మాట్లాడుతూ.. ఎల్లాపూర్ శివారులోని భూమిని కొనుగోలు చేసిన వ్యక్తి గుంతల మయంగా ఉన్న మట్టి రోడ్డును చదును చేసి బాగు చేయడం చూసి ఓర్వలేక కొంతమంది పనిగట్టుకొని కుంటను కబ్జా చేసినట్లు చిత్రీకరించారన్నారు. రైతులందరి ఆమోదయోగ్యంతో మట్టి రోడ్డును బాగు చేయడం జరిగిందని ప్రస్తుతం ధ్వంసం చేసిన రోడ్డును బాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కిషన్‌రావు, సర్పంచ్ అనిత యాదగిరి, రైతులు కాశయ్య, సదానందం, తదితరులు ఉన్నారు.

ఈనెల 17న బీరప్ప కల్యాణ మహోత్సవం



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

ఏప్రిల్ 17వ తేదీన బీరప్ప కళ్యాణ మహోత్సవం సందర్భంగా చేగుంట మండలం కర్నాల్‌పల్లి గ్రామంలో మంగళవారం కుర్మ సంఘం ఆధ్వర్యంలో నిషాన్‌తో ఇంటింటి కి వెళ్లి కురుమలు జోగు ఎత్తారు. ఈ17న జరిగే కళ్యాణ మహోత్సవానికి అందరూ ఆహ్వానితులేనన్నారు. ప్రజలందరూ సంతోషంగా ఉండాలని.. పాడి పంటలు సమృద్ధిగా పండాలన్నారు. ఈ సందర్భంగా కుర్మ సంఘం నాయకులు మాట్లాడుతూ.. కురుమ సంఘం తరపున చిన్నశి వనూర్ రోడ్డు పక్కన నూతన ఆలయాన్ని నిర్మించుకున్నామని.. ఈ కళ్యాణ మహోత్సవ వేడుకలు 14వ తేదీ నుండి ప్రారంభం అవుతాయన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ ఉత్సవాల్లో పాల్గొనాలన్నారు. కాగా మెదక్ పార్లమెంటు సభ్యులకు త్వరలోనే ఆహ్వాన పత్రికను అందజేస్తున్నామన్నారు. గ్రామంలో దేవతలకు బోనాలు, గంగకు, మై ల తీయడం, చివరి రోజు బీరప్ప కళ్యాణం ఘనంగా నిర్వహించి, అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని, తెలిపారు. కార్యక్రమంలో పెద్ద కురుమ శ్రీశైలం, పెద్ద గొల్ల శివయ్య, కానుగంటి లచ్చయ్య (మాజీ సర్పంచ్) దుబ్బ ఎల్లం, నెంబర్ పోచయ్య, డ్రైవర్ బీరయ్య, బిక్షపతి, ఇంటి ముంగట బీరయ్యా, మేస్త్రి కొమురయ్య, బొడ్డేల బిక్షపతి , తదితరులు పాల్గొన్నారు.

వార్డుల్లో సీసీరోడ్లు ప్రారంభం



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

చేగుంట పట్టణ కేంద్రంలో 12, 13 వ వార్డులలో స్థానిక సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ పాలకవర్గంతో కలిసి మంగళవారం సీసీరోడ్లను ప్రారంభించారు. కాగా గ్రామ పంచాయతీ నిధులు రూ.5 లక్షలతో సీసీరోడ్లు నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా 12వ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ.. సర్పంచ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో వార్డు సభ్యులు నాగరాణి, మహేష్, భూపాల్, కో ఆప్షన్ సభ్యులు రవి, నాయకులు రాజేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



మజ్జిక కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ జగదేవపూర్

వేసవి సమీపించి ప్రజలు ఎండలకు ఉక్కిరి బిక్కిరి అవుతున్న సంఘటనలు గమనించిన నాయకులు నీరు అందించే కేంద్రాన్ని సమకూరుస్తారు. ఏకంగా తీగుల్ నర్సాపూర్ సర్పంచ్ తన సొంత ఖర్చులతో మజ్జిగ, తాగునీటి కేంద్రాన్ని మంగళవారం ఉదయం కొండపోచమ్మ ఈఓ మోహన్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. కొండపోచమ్మ అమ్మవారి వద్దకు ప్రతి ఆదివారం, సోమవారం వేల సంఖ్యలో భక్తులు వస్తారు అని వాళ్లకు దాహార్తిని తీర్చడం కోసం ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. అమ్మవారి దేవస్థానం వద్ద వేసవికాలాన్నీ దృష్టిలో ఉంచుకుని ప్రతి సంవత్సరం ఏర్పాటు చేయడం జరుగుతుంది అన్నారు.ప్రతి ఒక్కరు ఏ5 కేంద్రాన్ని వినిగించుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సురేందర్ రెడ్డి బిఆరెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కంచర్ల స్వామి ఆలయ సిబ్బంది గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

అప్పుల బాధతో యువ రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన వర్గల్ మండలంలోని గిర్మపూర్‌లో జరిగింది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... గిర్మపూర్ గ్రామానికి చెందిన రాగట్ల ప్రభాకర్ (35) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవలే వ్యవసాయ భూమిలో 3 బోర్లు వేయగా నీళ్ల రాలేదు. గత కొద్దికాలంగా వ్యవసాయంలో నష్టం రావడంతో రూ.7.5 లక్షల అప్పు అయ్యింది. రోజు అప్పు గురుంచి ఆలోచిస్తూ మార్చి 26వ తేదీన వారి పొలంలో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి పది గంటలకు మృతి చెందారు. మృతుడి తండ్రి రాగట్ల పోచయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు గౌరారం ఎస్సై సంపత్ కుమార్ తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలంలోని అంక్షాపూర్ గ్రామానికి చెందిన సుద్దాల నారాయణకు సీఎంఆర్14 వేల చెక్ ను మంగళవారం అందించారు. చెక్ ను తీసుకున్న నారాయణ మంత్రి తన్నీరు హరీష్ రావు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పినకేశి శ్రీనివాస్ రెడ్డి, నారాయణ, దేవులపల్లి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

పేపర్ లీకేజీలపై విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి



నవతెలంగాణ-చేర్యాల

విద్యార్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతూ పరీక్ష పేపర్లను ఇష్టానుసారం లీక్ చేస్తూ వారి భవిష్యత్తును అంధకారం చేస్తుందని ఏఐఎస్బి జిల్లా అధ్యక్షులు పుల్లని వేణు అన్నారు. పేపర్ లీకేజీ పై మంగళవారం ఏఐ ఎస్ బి ఆధ్వర్యంలో చేర్యాల పట్టణ కేంద్రంలోని గాంధీ సెంటర్ వద్ద విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి దిష్టిబొమ్మ ను దహనం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆత్మకూరి హరికృష్ణ, చందు,రఘు, వంశీ, కిషోర్, సంజయ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

పేపర్ లీకేజీ ప్రభుత్వ అసమర్థకు నిదర్శనం

నవతెలంగాణ-నంగునూరు

పదోతరగతి పేపర్ లీకేజీ ఘటన ప్రభుత్వ అసమర్థకు నిదర్శనమని వైఎస్సార్ టీపీ మండల కన్వీనర్ ఎండీ ఇమ్రాన్ ఆరోపించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు ప్రారంభమైన వెంటనే వికారాబాద్ జిల్లాలో తెలుగు పేపర్, వరంగల్ జిల్లాలో హిందీ పేపర్ లీక్ అయిన పుకార్లు రావడం చూస్తుంటే విద్య శాఖ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. దీనికి పూర్తిగా బాధ్యత వహించి తెలంగాణ విద్య శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల పరిధిలోని జేపీ తండా ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఘనంగా స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. పై తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. బోధనలో ప్రతిభ కనబరచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి. ప్రభాకర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు స%శీ%గు రామకృష్ణ, ఉపాధ్యాయులు చంద్రం, శ్రీనివాస్ రెడ్డి, సిఆర్పీ అశోక్ పాల్గొన్నారు

హనుమాన్ శోభాయాత్ర కోసం విరాళాలు




నవతెలంగాణ-గజ్వేల్

హనుమాన్ జయంతి పర్వదినం సందర్భంగా. గజ్వేల్ లో హనుమాన్ భక్త బృందం.అధ్వర్యంలో ఘనంగా జరిగే హనుమాన్ శోభ యాత్ర కు. మున్సిపల్ చైర్మన్ రాజమౌళి 30, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మూడో వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య లక్ష్మీ సొసైటీ ద్వారా 20 వేల రూపాయలు అందించారు. వివేకానంద సొసైటీ గజ్వేల్ వారు తమ వంతు సహాయంగా 2000 రూపాయలను అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివేకానంద సొసైటీ అధ్యక్షులు వెలుగు నరేందర్, ప్రకాష్, వేణు, సురేష్, సుధాకర్, తిరుపతి, సందీప్, సంపత్, నాగరాజు తదితరులున్నారు.

టెన్త్ విద్యార్థులకు ఇబ్బంది కలిగించొద్దు

నవ తెలంగాణ- దుబ్బాక: పదో తరగతి పరీక్షలు జరుగుతున్నందున డీజే శబ్దాలతో టెన్త్ విద్యార్థులకు ఇబ్బందులు కలిగించద్దని దుబ్బాక సీఐ మున్నూరు కృష్ణ కోరారు. ఇప్పటికే పలుచోట్ల బలగం సినిమా ప్రదర్శన పేరిట అధిక శబ్దాలను కలుగజేసే విధంగా లౌడ్ స్పీకర్ లను ఏర్పాటు చేస్తున్నారని, దీంతో వారి చదువులకు ఆటంకం మేర్పడుతుందని పేర్కొన్నారు. అధిక శబ్దాలు కలగజేసే లౌడ్ స్పీకర్లు డీజేలను వినియోగిస్తే చట్టపరంగా వారిపై చర్యలు తీసుకోవాల్సివస్తుందని సిఐ హెచ్చరించారు.

కంపోస్ట్ ఎరువులతో అధిక దిగుబడి



నవతెలంగాణ -మెదక్‌డెస్క్

ఎరువులతో అధిక దిగుబడి సాధించవచ్చని లకుడారం సర్పంచ్ కందూరి కనకవ్వ ఐలయ్య అన్నారు. మంగళవారం కొండపాక మండలం లకుడారం గ్రామంలోని డంపింగ్ షెడ్లో తయారుచేసిన కంపోస్ట్ ఎరువును రైతులకు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హర్షత్ ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మరియా అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి లు సీఏలు కవిత రేణుక తదితరులు పాల్గొన్నారు

సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి















నవతెలంగాణ-మెదక్‌డెస్క్

ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎంపీపీ సాయిలు,డీసీసీబీ జిల్లా డైరెక్టర్ బక్కీ వెంకటయ్య ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, జెడ్పీటీసీ లక్ష్మి లింగం అన్నారు. కంటి వెలుగు కార్యక్రమంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతగానో మేలు చేకూరుతుందని తెలిపారు. మిరుదొడ్డి మండలం ఆల్వాల, భూంపల్లి గ్రామాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినితో కలిసి ఎంపీపీ సాయిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశంతో గ్రామ గ్రామాన కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొని కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. ఎవరికైనా కంటి సమస్యలు ఉన్నట్లయితే ప్రభుత్వం ఉచితంగా అద్దాలతో పాటు మందులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణ, సర్పంచ్ కిష్టయ్య, ఎంపీటీసీ ఉమారాణి, బి ఆర్ ఎస్ నాయకులు లింగం, దుబ్బరాజం పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామంలో గత వారం రోజుల నుండి కంటి వెలుగు వైద్య శిబిరం మంగళవారం ముగిసింది. కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి సన్మానం చేశారు. మా గ్రామానికి సేవ చేసినందుకు గ్రామస్తులందరూ కృతజ్ఞతలు తెలియజేశారు.సిద్ధన్నపేట గ్రామంలో 920 మంది హాజరయ్యారు. 378 మందికి కంటికి అద్దాలు అందించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది అంజలీదేవి, సుమలత, ప్రవీణ్, భాస్కర్, సరస్వతి, నాయకులు నాయకులు భాస్కర్ రెడ్డి, సురేందర్, జనార్దన్ రెడ్డి, మల్లేశం, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, రమేష్, మల్లేశం, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, సిఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో కంటి వెలుగు వైద్య శిబిరాన్ని మంగళవారం ఆ వార్డు కౌన్సిలర్ ముస్త్యాల తార-యాదగిరి తో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి-శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ అందత్వ నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ జి. రాజేంద్ర కుమార్,కౌన్సిలర్ లు మంగోలు చంటి, ఆడెపు నరేందర్,పచ్చిమడ్ల సతీష్, తుమ్మలపల్లి లీల సంజీవులు, జుబేదా ఖాతూన్-ఎక్బాల్, మేనేజర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

అక్కన్నపేట మండలం కట్కూరు గ్రామంలో కంటి వెలుగు అలాగే స్టీల్ బ్యాంక్ ను మండల ఎంపీపీ లక్ష్మీ బీలు నాయక్, సర్పంచ్ జిల్లెల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన కంటి వెలుగును ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, ఎంపిటిసి భూపతి సుదేష్ణ, ఎంపీఓ కవి కుమార్, వినిత, మోహన్ సతీష్, సూపర్వైజర్లు విజయ, ఏఎన్ఎం రజిత, పంచాయతీ కార్యదర్శి, గుగులోత్ మోహన్, అంగన్వాడి టీచర్లు రజిత, అనసూర్య ,అరుణ, రవళి, ఐకెపి సిఏలు, శోభ ,పద్మ ,విజయ, కవితలు ఆశా కార్యకర్తలు, స్వరూప, రాధికా, దేవేంద్ర, భారతి, కవిత, రేణుక గ్రామ ప్రజలు , గ్రామపంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

నవతెలంగాణ -దౌల్తాబాద్

మండల పరిధిలోని దౌల్తాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని షేర్‌పల్లి బందార గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక సర్పంచ్ పంచ స్వప్న జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏ ఒక్కరూ నిర్లక్ష్యం చేయరాదని ప్రజలను కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కోట్లాది రూపాయల ఖర్చు చేసి ప్రవేశపెట్టిన ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ స్వాగతించి పేద ప్రజల అంధత్వం నుంచి కాపాడాల్సిన అవసరం ఉందని ప్రజాప్రతితులను విజ్ఞప్తి చేశారు. అదే మాదిరిగా వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి క్యాంపుకు వచ్చే విధంగా ప్రజలను ప్రోత్సహించవలసిన అవసరం ఉందని తెలిపారు. అప్పుడే ముఖ్యమంత్రి కన్న కలలు సహకారం అవుతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జోడు నవీన్ కుమార్, వైద్యాధికారులు, ఆశ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన వార్డు కౌన్సిలర్ గన్నెట్టి చందన రవీందర్ అన్నారు. మంగళవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరికి కంటి వైద్యం అందుబాటులోనికి తీసుకురావడానికి కంటి వెలుగు ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కంటి సమస్యలున్న వారు మన వద్ద సాయిరాం టెంపుల్ లో జరిగే ఉచిత కంటి పరీక్షా శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.. ఇందులో ఉచితంగా మందులు, కళ్ళద్దాలు ఇస్తారని ఆమె చెప్పారు. కంటి పరీక్షలకు వచ్చే ముందు మీ వద్దనున్న ఆధార్/రేషన్ కార్డు / ఆరోగ్యశ్రీ కార్డు వెంట తీసుకుని తీసుకురావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు యువత, బాల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -సిద్దిపేట

కంటి వెలుగు పథకం తో ప్రజలు దృష్టిలోప నివారణ జరుగుతుందని ఎంపీపీ శ్రీదేవి చంద్రావు అన్నారు. మంగళవారం రూరల్ మండల పరిధిలోని చింతామడక గ్రామంలో రెండో విడత కంటి వెలుగు పథకాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శరీర అవయవాలలో అతి ముఖ్యమైనది కన్ను కాబట్టి, సీఎం కేసీఆర్ దృష్టిలోపం నివారణ అరికట్టాలని ఉద్దేశంతో రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా దేశంలోనే అతి పెద్ద పథకం కంటి వెలుగు అన్నారు. మన ఇంటి వద్దకే వచ్చి కంటి పరీక్షలు చేసి అవసరమైతే ఆపరేషన్లకు కూడా ఉచితంగానే చేస్తారని అన్నారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరి హంసకేతన్ రెడ్డి, ఎంపిటిసి జ్యోతి రాందేవ్, ఉపసర్పంచ్ మోత్కు రవి, ఎంపీడీవో సమ్మిరెడ్డి, ఎంపీఓ హరి ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియదర్శిని, ఏఎన్ఎం సుజాత, జ్యోతి, డిఓ శివ, ఆశా వర్కర్ బాలమణి, రేణుక ,కళావతి, సునీత, అంగన్వాడీ టీచర్స్ బాలలక్ష్మి, రాజేశ్వరి, శ్రీలత, సి ఏ లీడర్ వందన, ఇందిరా ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పల్లెలను కన్నీరు పెట్టిస్తున్న బలగం

- పల్లెలను తాకిన బలగం చిత్రం





నవతెలంగాణ -గజ్వేల్

మానవ సంబంధాలతో ముడిపడి ఉన్న బలగం చిత్రం ఇప్పుడు పల్లెల్లో ప్రజల చేత కన్నీరు పెట్టిస్తుందని చెప్పాలి. పట్టణాల్లో సైతం సినిమాకు వెళ్లిన ప్రతి ఒక్కరు కన్నీరు పెట్టకుండా బయటకు రాలేరు. ఎన్నో దశాబ్దాలుగా పల్లెలు సినిమాలకు దూరం ఉంటున్నాయి. మానవ సంబంధాలతో ముడిపడి ఉన్న ఈ చిత్రం పల్లెను తాకడంతో మహిళలు వృద్ధులు సంబరపడుతున్నారు. అన్ని వర్గాల ప్రజల చేత కన్నీరు పెట్టిస్తుంది. పట్టణాలలో సినిమా థియేటర్లు కాకుండా పల్లెలు తాకి బలగం చిత్రం చూసి ప్రజలు 'బలటీ అంటున్నారు. నిన్న మొన్నటి వరకు గజ్వేల్ నియోజకవర్గంలో పలు సినిమా థియేటర్ గత నాలుగు సంవత్సరాలు నుండి ఏ చిత్రం కూడా నెలరోజులపాటు ఆడిన దాఖలాలు అని యజమానులు చెబుతున్నారు.. ఫిబ్రవరి 11న విడుదలైన బలగం చిత్రం ఇప్పుడు పల్లెలను కన్నీరు పెట్టిస్తుంది. అన్నా తమ్ముడు అన్నా చెల్లెలు తండ్రి కొడుకుల మధ్య ముడిపడి ఉన్న మానవ సంబంధాలను కండ్లకు కట్టినట్టు దర్శకుడు వేణు చిత్రీకరించినట్లు గ్రామాల్లో పలువులు విద్యావంతులు చర్చించుకోవడం కనిపిస్తుంది. సాయంత్రం 6 గంటలకు గత వారం రోజులుగా ప్రతి పల్లెలో ప్రొజెక్టర్ ద్వారా బలగం చిత్రాన్ని సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మంత్రులు , ఎమ్మెల్యేలు ఆయా నియోజకవర్గంలో ప్రదర్శనకు సహకరిస్తున్నారు. బలగం చిత్రం పల్లెను కూడా కన్నీరు పెట్టిస్తుంది.

నవతెలంగాణ-మర్కుక్

కుటుంబ బాంధవ్యాలు ఇతివృ త్తంగా ఇటీవల విడుదలైన బలగం సినిమాను మండల కేంద్రమైన మర్కుక్‌లో సోమవారం రాత్రి బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, గ్రామ పంచాయతీ పాలకవర్గం అధ్వర్యంలో రంగనాయక స్వామి ఆలయం వద్ద ప్రదర్శించారు. నలుగురు కలిస్తే చాలు ఆ సినిమా గురించే మాట్లాడు కుంటున్నారు.. కుటుంబ కలహాలతో బంధాలు ఎలా దెబ్బతిం టున్నాయో దాని పై కథనం నడుస్తోంది. బలగం సినిమా ఓటీటీలో రిలీజ్ అయిన తర్వాత పల్లె ప్రజలకు ఉచితంగా చూపించడానికి కొంత మంది నేతలు ఊరి నడుమ స్క్రీన్లను ఏర్పాటు చేసి సినిమాను ఏర్పాటు చేస్తున్నారు. చిన్న పిల్లల నుంచి మొదలుకొని వృద్దులు చూస్తున్నారు. గతంలో భాగోతం. ఒగ్గు కథలు చూడడానికి ఎలా వచ్చేవారో ఈ సినిమా చూడనికి కూడా అలాగే తరలివచ్చారు. సినిమాలో మనిషి చనిపోయినప్పుడు బయటపడే కుటుంబ కలహాలపై పాట జనాల ఆత్మీయతను కదిలిస్తోంది.బలగం సినిమాను తీలకించిన వారిలో బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, సర్పంచ్ అచ్చంగారి భాస్కర్,బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్, ఆత్మ కమిటి డైరెక్టర్ యావగారి సంతోష్ రెడ్డి, వంటి మామిడి మార్కెట్ కమిటి డైరెక్టర్ కటకం ప్రవీణ్ చారి,బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు టి.అజయ్ రెడ్డి,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మొర్సు శ్రీనివాస్ రెడ్డి,మొర్సు కర్ణాకర్ రెడ్డి, సాయిని మహేష్,బి.మల్లేష్ యాదవ్,నాగిరెడ్డి,ప్రవీణ్ రెడ్డి, విద్యాసగర్ రెడ్డి, ఆకుల అనిల్,చింటూ, శ్రీకాంత్ గౌడ్,తదితరులున్నారు.

పెద్దమాసాన్‌పల్లిలో బీఆర్ఎస్ బూత్ కమిటీల ఎన్నిక



నవతెలంగాణ-తొగుట

సీఎం కేసీఆర్ సారథ్యంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మండ ల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పార్టీ శ్రేణులకు సూచించారు. మంగళవారం మెదక్ పార్లమెంట్ సభ్యులు, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్య క్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు మండ లంలోని పెద్దమసాన్ పల్లి గ్రామంలో వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తో కలిసి బీఆర్ఎస్ బూత్ కమిటీలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలం గాణ లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కొన సాగుతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. 2014 ముందు మన ప్రాంతంలో ఉన్న పరిస్థితి, నేడు ఏ విధంగా అభివృద్ధి, సంక్షేమం ద్వారా మార్పులు జరిగాయో ప్రజలకు సవివరంగా వివరించాలన్నారు.బూత్ కమిటీ సభ్యులు సీని యర్ కార్యకర్తల సహకారంతో ప్రజల్లోకి వెళ్లి పార్టీ, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి తెలిసేలా కృషి చేయాలన్నారు.త్వరలోనే మండలంలోని గ్రామ గ్రామన బూత్ కమిటీ లను ఏర్పాటు చేస్తామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమ యం నుండి పెద్దమసాన్ పల్లి గ్రామం బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలిస్తుందని గుర్తు చేశారు.నాడు కరువు కాటకాలతో కరెంటు కోతలతో రైతులు ఆత్మహత్యలతో అప్పుల బాధలతో చాలా ఇబ్బం దులు పడే వారిని నేడు,సాగునీరు,తాగునీరు రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబా రక్,అర్హులైన వారికి పెన్షన్ లాంటి ఎన్నో పథకాల తో సంక్షేమ పథకాలతో తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు.తెలంగాణ లో చెపడుడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ను స్ఫూర్తిగా తీసుకొని దేశంలో వివిధ రాష్ట్రాలలో కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు.ఈ విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు.బూత్ కమిటీ అధ్యక్షులుగా సీనియర్ నాయకులు పురా మాండ్ల నారాయణరెడ్డి, కొల కనకయ్యలను, సోష ల్ మీడియా ఇంచార్జి గా బి. మహేందర్ లను ఎన్నుకున్నారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కొత్త ప్రభాకర్ రెడ్డి గారికి భారీ మెజారిటీ అందించే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు సిరినేని గోవర్ధన్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది రాంరెడ్డి, సర్పంచ్ మెట్టు వరలక్ష్మి స్వామి, ఎంపీటీ సీ మాష్టి సుమలత కనకయ్య, ఉప సర్పంచ్ అల్వాల రాజిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ పురమాండ్ల నారాయణరెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు బోయిని శ్రీనివాస్, నాయకులు పన్యాల ఎల్లారెడ్డి, కొల కనకయ్య, పన్యాల మధుసూదన్ రెడ్డి,దేవరాయ యాదగిరి,పడిగే మల్లేశం,బోయిని రాములు, మాధుపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చదువుకు పేదరికం అడ్డు కాదు



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

చదువుకు పేదరికం అడ్డు రాదని కుకునూరువల్లి ఎస్సై పుష్పరాజ్ అన్నారు. మంగళవారం కొండపాక మండలం కుకునూరుపల్లి లోని సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థి గ్రామానికి చెందిన వెంకటయ్య కనకమ్మ కుమారుడు మధుసూదన్ ఫిజియోథెరపీలో డాక్టర్ ఆఫ్ డిగ్రీ సాధించి సిరిసిల్ల ఏరియా హాస్పిటల్‌లో ఉద్యోగం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి నిరుపేద కుటుంబంలో జన్మించి ఉన్నత విద్య అయిన డాక్టర్ని సాధించటం చాలా గర్వకారణంగా ఉంది అని చదువుకి పేదరికం అడ్డు కాదు అని కష్టపడి చదివిన ప్రతి వ్యక్తి ఉన్నత శిఖరాన్ని అధిరోహిస్తాడు అన్నారు సెయింట్ ఆన్స్ హై స్కూల్ పదవ తరగతి ప్రారంభించిన దగ్గరినుండి ఇప్పటికీ ఐదుగురు విద్యార్థులు డాక్టర్ వృత్తిని చేపడుతున్నారు అని స్కూల్ కరస్పాండెంట్ ని అభినందించారు. కరస్పాండెంట్ చంటి మాట్లాడుతూ. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహిస్తూ ఉంటే ప్రతి విద్యార్థి ప్రయోజకుడే అవుతాడని చిన్న వయసులోనే డాక్టర్ ఆఫ్ మెడిసిన్ సాధించటం చాలా అరుదైన విషయమని మధుసూదన్ తో పాటు వారి తల్లిదండ్రులను కూడా అభినందించారు. విద్యార్థి డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ కనీస ఫీజులు కూడా కట్టలేని పరిస్థితి మా కుటుంబం ది అయినా యాజమాన్యం ప్రోత్సాహంతో వారి సహకారంతో నేను ఇంతటి వాడిని కాగలిగినాను నాకు సహకరించిన పాఠశాల ప్రిన్సిపల్ సరోజినీ నాయుడు మరియు కరస్పాండెంట్ చంటి గార్లకు నా జీవితాంతం రుణపడి ఉంటాను అని తెలియజేశారు. కార్యక్రమంలో మధుసూదన్ క్లాస్మేట్స్ మధు గౌడ్ రోహిత్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

పేదలకు కల్యాణలక్ష్మితో ఊరట



నవతెలంగాణ -గజ్వేల్

పేద ఆడబిడ్డకు కళ్యాణ లక్ష్మి ఎంతో ఆదుకుంటుందని గజ్వేల్ మండలం బయ్యారం గ్రామ సర్పంచ్ మద్దూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం బయ్యారం గ్రామంలో పలువురికి కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ల కృషితో పేదలకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందిస్తున్నమన్నారు. బయ్యారం గ్రామానికి చెందిన మెట్టు లూర్థి మేరీ,.మెట్టు సునీత రూ.1,00,116 కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశామని చెప్పారు. మన రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తుందని, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అందిస్తూ పేదింటి ఆడపిల్లలకు అండగా నిలుస్తుందని,పేదల సంక్షేమమే కెసిఆర్ ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్ , మండల యూత్ అధ్యక్షులు కొలిచేలిమి కుమార్ , మండల బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు పంగ మోహన్ బాబు , గ్రామ పంచాయితీ కో- ఆప్షన్ కారింగుల శ్రీనివాస్ రెడ్డి , గ్రామస్థులు కుమ్మరి వెంకటేశం, కారింగుల నారాయణ రెడ్డి, కుమ్మరి యాదయ్య, పంగ స్వామి, మైస గణేష్, పంగ జగన్, పంగ నవీన్, పంగ యాదగిరి, బాల మల్లు, రాజు తదితరులు పాల్గొన్నారు.

దేశ్‌పాండే ఫౌండేషన్ సేవలు అభినందనీయం



నవతెలంగాణ-నంగునూరు

గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయడానికి, ఆంగ్ల భాష పట్ల ఉన్న భయాందోళన తొలగించడానికి దేశ్ పాండే ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని గ్రామ సర్పంచ్ యం.డీ. అజీజ్ పేర్కొన్నారు. మంగళవారం నంగునూరు మండలం నర్మెట ప్రాథమిక పాఠశాల దేశ్ పాండే ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో గత సంవత్సర కాలంగా నిర్వహించిన స్పోకెన్ ఇంగ్లీష్ తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన నమూనాల స్టాళ్లను ప్రారంభించారు. ఆంగ్ల భాషలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభా పాటవాలను అభినందించారు.అధ్యక్షత వహించిన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్లాటి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ్ పాండే ఫౌండేషన్ వారి సేవలు అమోఘమని వారి యొక్క సేవలను విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా దేశ్ పాండే ఫౌండేషన్ విద్యార్థులకు కోర్సు పూర్తి చేసిన సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కృత్యాలు అందరిని అలరించజేశాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ నర్సింలు, పాఠశాల ఉపాధ్యాయులు భోజు సీతారాములు, గడిల శ్రీకాంత్, పద్మ ,శారద, దేశ్ పాండే ఫౌండేషన్ ప్రతినిధులు లావణ్యశిల్ప, వంశీ, విద్యార్థుల తల్లిదండ్రులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో చికిత్స శిబిరం



నవతెలంగాణ -సిద్దిపేట అర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం ఇన్సాన్‌పల్లిలో మంగళవారం ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో సుమారు 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. అవసరం ఉన్నవారికి స్థానికంగా మందులు అందించామని ఇంకా మేజర్ చికిత్స అవసరం ఉన్నవారు ఆసుపత్రిని సంప్రదించాలని సూచించామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రవీందర్ గౌడ్ పంచాయతీ కార్యదర్శి బాబుచ సిబ్బంది పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పై ప్రాజెక్ట్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు మిషన్ భగీరథ ప్రాజెక్టు కై సోమవారం ఏన్సాన్ పల్లి గ్రామంలో పర్యటించారు. సర్పంచ్ రవీందర్ గౌడ్ తో కలిసి విద్యార్థులు గ్రామంలో పర్యటించి మిషన్ భగీరథ పనితీరును తెలుసుకున్నారు.


కార్యకర్తలకు అండగా నిలుస్తున్న బీఆర్ఎస్



నవతెలంగాణ - దౌల్తాబాద్

కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని మెదక్ పార్లమెంటు సభ్యులు, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. దౌల్తాబాద్ మండలంలోని మాచిన్ పల్లికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త శేరిల్లా లక్ష్మణ్ ప్రమాదవశాత్తు మరణించిన విషయం తెలిసిందే బీఆర్ఎస్ పార్టీ నుంచి 2 లక్ష రూపాయల బీమపరిహారం చెక్కు మంజూరైంది.ఎంపీ లక్ష్మణ్ సతిమణి లక్ష్మి కి చెక్కు అందించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టమొచ్చిన అండగా ఉంటామని ఆయన తెలిపారు. వారుతో పాటు దౌల్తాబాద్ మండలం పార్టీ అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్ ఎంపీటీసీ వీరమ్మ మల్లేశం. మాచినపల్లి సర్పంచ్ తనయుడు బొక్కల. నాగరాజు గ్రామ కమిటీ అధ్యక్షులు భూషణం. మామిండ్ల నాగరాజు. ఇందుప్రియల్ సర్పంచ్ కుమార్, వేంపల్లి శ్రీను. మల్లయ్య, స్వామి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మెదక్
బుధవారం 5 ఏప్రిల్ 2023



ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు



నవతెలంగాణ దుబ్బాక రూరల్

దుబ్బాక సర్కిల్ పరిధిలోని పలు గ్రామాల్లో అధిక శబ్దాలతో కూడిన లౌడ్ స్పీకర్లతో రాత్రిపూట విద్యార్థులకు, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవని దుబ్బాక సీఐ మున్నూరు కృష్ణ హెచ్చరించారు. మంగళవారం దుబ్బాక సర్కిల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులకు 10వ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్నాయని, అధిక శబ్దాలను కలగజేసే డీజేలను, లౌడ్ స్పీకర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించవద్దని కోరారు. ముఖ్యంగా ప్రస్తుతం వివిధ గ్రామాల్లో బలగం సినిమా ప్రదర్శన పేరుతో గ్రామ పంచాయతీల వద్ద ప్రొజెక్టర్లను ఏర్పాటు చేస్తూ, అధిక శబ్దాలను కలగజేసే లౌడ్ స్పీకర్లను ఉపయోగిస్తూ సినిమాను ప్రదర్శిస్తున్నారని, ఫలితంగా చదువుకునే విద్యార్థులకు, వృద్ధులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి అన్నారు. ఎవరైనా డీజేలను, అధిక శబ్దాలను కల చేసే లౌడ్ స్పీకర్లను వినియోగిస్తూ ఇబ్బందులు కలగజేసినట్లైతే వారి పైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బూత్‌సశక్తీకరణ్ అభియాన్‌పై అవగాహన



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని బాలాజీ నగర్ లో బీజేపీ బూత్ సశక్తికరణ్ అభియాన్ కార్యక్రమాన్ని మంగళవారం శక్తి కేంద్ర ఇంచార్జీ గాదాసు రాంప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, స్వల్పకాలిక విస్తారక్ జున్నోజు శ్రీకాంత్ హాజరై మాట్లాడాతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికి తెలిసేలా, వివరించాలని సూచించారు. భారత ప్రధానమంత్రి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ప్రపంచంలోని నంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు తగరం లక్ష్మణ్, కార్యదర్శి ఎగ్గోజు నవీన్, ట్రేడర్స్ సెల్ కన్వీనర్ అనుమోజు ఆంజనేయులు, మోర రమేష్, కార్యదర్శి దాసరి సాగర్, ఉప్పుల శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆకాల వడగండ్ల వర్షం

- నేల రాలిన మామిడి కాయలు
- గాలికి లేచిన రైతు వేదిక రేకులు



నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని నంగునూరు, ఘనపూర్ గ్రామాల్లో మంగళవారం సాయంత్రం కురిసిన అకాల వడగండ్ల వర్షంతో చేతికొచ్చిన వరి పంటకు నష్టం వాటిల్లింది. గాలి దుమారంతో కురిసిన వడగళ్ల వానతో మామిడికాయలు నేలరాలాయి. గాలికి చెట్లు విరిగాయి. నంగునూరు రైతు వేదిక పైకప్పు రేకులు గాలి దుమారానికి లేచాయి. ఉదయం నుండి తీవ్రంగా ఎండ ఉండడంతో వర్షం రావొచ్చని అనుమానంతో ఉన్న నిజంగానే విపరీతంగా గాలి ధాటికి నీడ, నిలువు కోసం రైతులు ఉరుకులు, పరుగులు తీశారు. ఈ విషయంపై రెవిన్యూ, వ్యవసాయ అధికారులను వివరణ కోరగా బుధవారం క్షేత్రస్థాయి పర్యటన చూసి అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు.

ప్రమాదానికి గురైన విద్యుత్ హెల్పర్ చేయి తొలగింపు

నవతెలంగాణ-తొగుట

ప్రమాదానికి గురైన విద్యుత్ హెల్పర్ ఎడమ చేయి తొలగించే దుస్థితి ఏర్పడింది. మంగళవారం గ్రామ ప్రజలు తెలిపిన వివరాలు ప్రకారం... బండారు పల్లి గ్రామ విద్యుత్ హెల్పర్ గా విధులు నిర్వహిస్తున్న బుచక్క మహేందర్ విద్యుత్ ప్రమాదానికి గురై ఉస్మానియా ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ప్రాణాపాయ స్థితిలో కొట్టు మిట్టా డుతున్న మహేందర్ ఎడమ చేతికి తీవ్ర గాయం కావడంతో మోచేతి వరకు తొలగించే దుస్థితి ఏర్పడిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందిగా పను లు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న మహేందర్ చేతిని కోల్పోవడంతో కుటుంబ పోషణ ఇబ్బంది గా మారడం బాధాకరమన్నారు. దీనిపై ప్రభుత్వం, విద్యుత్ శాఖ స్పందించి బడితునికి న్యాయం చేయాలని కోరుతున్నారు.

విద్యార్థులు ఆరోగ్య సూత్రాలు పాటించాలి



నవతెలంగాణ సిద్దిపేట అర్బన్

ఆరోగ్య సూత్రాలు పాటించడం వలన శారీరకంగా ఆరోగ్యంగా ఉండి చదువులో ముందు ఉండవచ్చని సర్పంచ్ రవీందర్ గౌడ్ విద్యార్థులకు సూచించారు. ఎన్ఎస్ఎస్ క్యాంపు లో భాగంగా మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం ఏన్సాన్ పల్లి లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య సూత్రాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బైరయ్య లయన్స్ క్లబ్ అధ్యక్షులు సత్యానందన్ లతో కలిసి సర్పంచ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. దంతావధానం తీసుకోవలసిన జాగ్రత్తలపై డాక్టర్ రజనీకాంత్ విద్యార్థులకు సలహాలు సూచనలు చేశారు. ఐదు రోజులపాటు గ్రామంలో ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహించే డిగ్రీ కళాశాల విద్యార్థులకు కృతజ్ఞతలను తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, డాక్టర్ అయోధ్య రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాబు తదితరులు పాల్గొన్నారు.

ముక్కపల్లిసాగర్‌కు ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో ఇంద్రాణి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఈనెల 9 ,10 తేదీలలో తిరుపతి జిల్లా మహతి ఆడిటోరియంలో 48 గంటలపాటు ప్రపంచ తెలుగు సాహితి బ్రహ్మోత్సవాల కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మహాసభల్లో పాల్గొని కవిత గానం చేసేందుకు తెలంగాణ రాష్ట్రం సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పద్మనాభునిపల్లి గ్రామానికి చెందిన ముక్కపల్లి సాగర్ కి శ్రీ శ్రీ కళా వేదిక కార్యవర్గం ఆహ్వానం పత్రం మంగళవారం అందింది. ఈ సందర్భంగా ముక్కపల్లి సాగర్ మాట్లాడుతూ ఈ ఆహ్వానం పత్రం అందడం చాలా సంతోషకారమని అని, ఆహ్వానాన్ని అందజేసినందుకు వారికి సాగర్ ధన్యవాదాలు తెలిపారు. జనవరి నెలలో శ్రీ శ్రీ కళావేదిక వారు శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసిన "యువ కవి సమ్మేళనం" కార్యక్రమంలో పాల్గొని సాహితీ రంగంలో తన కవిత్వాన్ని చదివి సన్మానాన్ని పొందాడు. ఇప్పుడు తిరుపతిలో జరిగే ఉత్సవంలో కూడా కవిత గానం చేసి సాహితీ రంగానికి తన వంతు కృషి చేస్తానని సాగర్ పేర్కొన్నారు.

ఉగాది కథల పోటీల్లో మండల విద్యార్థికి బహుమతి



నవతెలంగాణ-తొగుట

ఉగాది కథల పోటీలో మండల విద్యార్థికి ప్రథమ బహుమతి రావడం హర్షించ దగ్గ విషయమని మండల వైద్యాధికారి సత్తు యాదవ రెడ్డి అన్నారు. మంగళవారం సిద్దిపేట ప్రతిభా డిగ్రీ కళాశాలలో సుగుణ సాహితీ సమితి ఏర్పాటు చేసిన ఉగాది కథల పోటీ విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మండలానికి చెందిన చందాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువు తున్న ఏడవ తరగతి విద్యార్థి ఆదిత్యవర్ధన్‌కు తెలంగాణ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ గుమ్మన్న గారి బాల శ్రీనివాస్ గుప్తా ప్రథమ బహుమతి, రూ.1500 నగదు పురస్కారం అందించారు. ఈ సందర్భంగా విద్యాధికారి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుగుణ సాహితీ సమితి కన్వీనర్ బైతి దుర్గయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ గరిపల్లి సిద్దేశ్వర్, అనిశెట్టి సతీష్ కుమార్ పాల్గొన్నారు.

రెడ్ల ఆత్మీయ సమ్మేళనం వాల్ పోస్టర్ విడుదల



నవతెలంగాణ-మర్కూక్

రెడ్ల ఆత్మీయ సమ్మేళనం వాల్ పోస్టర్ ను మంగళవారం రెడ్డి సంఘం మర్కూక్ మండలాధ్యక్షులు రాజన్నగారి సుధాకర్ రెడ్డి మంగళవారం మండలలోని అంగడి కిష్టాపూర్ గ్రామంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రెడ్డి సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ అధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలో ఈనెల 8న బైరి అంజయ్య గార్డెన్ లో తలపెట్టిన రెడ్ల అత్మీయ సమ్మేళనముకు ప్రతి ఇంటి నుంచి ఒకరు వచ్చి రెడ్ల ఆత్మగౌరవాన్ని చాటాలన్నారు. ప్రభుత్వం 2018 ఎన్నికల మ్యానిఫేస్టోలో పెట్టిన రెడ్డి కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి ,ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు కాసుల గోవర్ధన్ రెడ్డి, కోండల్ రెడ్డి, యాదవరెడ్డి, బాల్ రెడ్డి,సంజీవరెడ్డి, కర్ణాకర్ రెడ్డి,ముద్రాతి బాల్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, బంకు బాల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాజు రెడ్డి, తదితరులున్నారు.

పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 19 వార్డులో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు రామమణి 60, నరసవ్వ 36,000 వేల విలువైన చెక్కులను 19 వ వార్డు కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజు అందించారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నారని ఆమె చెప్పారు. ముఖ్యమంత్రి సహా నిధి గజ్వేల్ మున్సిపల్ లో ఎంతోమంది పేదవారికి ఆపదలో ఆదుకుంటుందని ఆసుపత్రి ఖర్చులను కొంత ఆదుకుంటుందని ఆమె అన్నారు. గతంలో ఏ ప్రభుత్వంలో ఇలాంటి కార్యక్రమాలు తీసుకురాలేదన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారికి వస్తున్న కష్టసుఖాలు తాను పాల్పంచుకుంటున్నట్లు అవసరమైతే సాయం అందిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నుండి చెక్కుల మంజూరుకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు , తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డిలకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.



నింగి నేల ఉన్నంతవరకు గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ సారే



నవతెలంగాణ- గజ్వేల్

నింగి నేల ఉన్నంతవరకు గజ్వేల్ ఎమ్మెల్యేగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సారే కొనసాగుతారని తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దేవి రవీందర్ అన్నారు. మంగళవారం గజ్వేల్ లో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ ఎమ్మెల్యే స్థానంపై పోటీ చేయాలని చాలామంది నాయకులకు ఉంటుందని, అభివృద్ధి మాత్రం మనకు సాధ్యం కాదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నుండి రెండుసార్లు గెలిచి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా చేసిన అభివృద్ధిని చూసేందుకు వివిధ రాష్ట్రాల నుండి ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు వచ్చి పరిశీలన చేస్తున్నారంటే గతంలో ఉన్న గజ్వేల్ కు ఇప్పుడున్న గజ్వేల్ కు తేడాను ప్రజలు ఇప్పటికే గుర్తించి కెసిఆర్ సారే ఉండాలని అందరూ కోరుకుంటున్నారని ఆయన చెప్పారు. మనకున్న సమస్యలను, వ్యక్తిగత పనులు మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిల కృషితో పరిష్కరించుకో వచ్చన్నారు. వ్యక్తిగత అభిప్రాయాలు సమస్యల కన్నా గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని లక్ష పైగా మెజార్టీతో మూడోసారి గెలిపించి ముఖ్యమంత్రి సీట్ల కూర్చున్న పెట్టాలని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఉన్న పార్టీ పెద్దలు, కార్యకర్తలు, నాయకులు సైనికులుగా పనిచేసే ముఖ్యమంత్రికి మంచి పేరు తీసుకు వద్దామని ఆయన అన్నారు.

యువత నడుం బిగిస్తే భారత్ అగ్రరాజ్యం

- ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

పుష్కలమైన సహజ వనరులు ఉన్న భారతదేశం యువతరం నడుం బిగిస్తే అగ్రరాజ్యంగా ఎదగడం ఖాయమని ఎం.ఎల్.సి.డాక్టర్ వంటేరు యాదవరెడ్డి అభిప్రాయపడ్డారు. కొండపాక మండలం మర్పడగ గ్రామంలోని శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో సిద్దిపేట డిగ్రి కళాశాల ఎన్.ఎస్.ఎస్.4, 7 విభాగాల ప్రత్యేక శిబిరం ముగింపు సమావేశం మంగళవారం జరిగింది కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ప్రసంగిస్తూ విద్యార్థినుల సర్వతోముఖాభివృద్ధి కోసం కెసిఆర్,హరీష్ రావు అద్భుతమైన ప్రణాళికలు అమలు చేస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు తాము వైద్య విద్యను అభ్యసించిన కాలం లో ఉమ్మడి రాష్ట్రంలో రెండే మెడికల్ కాలేజీలు ఉండేవని ఇప్పుడు తెలంగాణాలో జిల్లాకో మెడికల్ కాలేజీ ఉందన్నారు.ఎన్.ఎస్.ఎస్.శిబిరాల వల్ల విద్యార్థులకు సమాజం పట్ల స్పష్టమైన అవగాహన సేవా దృక్పథం కలుగుతాయన్నారు.గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యతో పాటు సమాజంలోని అన్ని కోణాలపట్ల సమగ్రత సాధించి చక్కటి భవితకు పునాదులు వేసుకోవాలన్నారు ప్లతిష్ఠాత్మకమైన సిద్ధిపేట కళాశాలలో విద్యను అభ్యసించడం ఒక వరమని తాను కూడా ఇదే కళాశాల విద్యార్థినని శ్రీనివాస్ అన్నారు.సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్.మహిళా విభాగం ఆధ్వర్యంలో మర్పడగ,రాంపల్లి గ్రామాల్లో వారం రోజులుగా ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.మెగా హోమియో వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చిందన్నారు.శిబిరం విజయవంతం కావడానికి ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ పల్లవి, డాక్టర్ రాణి చేసిన కృషిని ఆయన అభినందించారు.కార్యక్రమంలో క్షేత్రనిర్వాహకులు డాక్టర్ చెప్పెల హరినాథశర్మ,మర్పడగ సర్పంచ్ రజితారాజిరెడ్డి,సురేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ పల్లవి డాక్టర్ రాణి అధ్యాపకులు డాక్టర్ గోపాల సుదర్శనం, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు క్షేత్రం ఆవరణలో ఎం.ఎల్.సి.డాక్టర్ యాదవరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అతిథులను ఎన్.ఎస్.ఎస్ పక్షాన ఘనంగా సత్కరించారు.



మార్కెట్ పరిశుభ్రత మనందరి బాధ్యత

నవతెలంగాణ -గజ్వేల్

మార్కెట్ నిర్వహణ, పరిశుభ్రత ఉంచుకోవడం మన అందరి బాధ్యతగా పనిచేయాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సమీకృత మార్కెట్లో చిరు వ్యాపారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. బయట రోడ్ల మీద అమ్మకాలు నిర్వహించే చిరువ్యాపారులతో మార్కెట్లో అమ్మకాలు జరిపే వ్యాపారస్తులతో సమావేశం తరచుగా నిర్వహిస్తామన్నారు.. ముఖ్యమంత్రి కేసీఆర్ అద్భుతమైన ప్రణాళికలతో ముందుచూపుతో గజ్వేల్ ప్రజలకు అందుబాటులో ఉండే విదంగా మంచి వెజ్ అండ్ నన్వేజ్ మార్కెట్ నిర్మించి మనకు ఇచ్చారని వారి ఆశయాలకు అనుగుణంగా మనం మార్కెట్ నిర్వహణ సక్రమంగా నడపాలని అన్నారు. కొందరు బయట కూరగాయలు , పండ్లు అమ్ముతున్నారని ఇది సరికాదన్నారు. ప్రతి ఒక్కరికి ఇక్కడ స్టాల్స్ అందుబాటులో ఉన్నాయని ఇక్కడే తమ వ్యాపారం నిర్వహించాలని అన్నారు. .దానికి అనుగుణంగానే వారికి స్టాల్స్ కేటాయింపు కూడా జరిగిందన్నారు. ఎవరు ఐతే పరిశుభ్రత పాటిస్తూ తాజాగా కూరగాయలు, మాంసాన్ని కొనుగోలుదారులకు విక్రయిస్తే వారిని గుర్తించి ప్రోత్సాహకముగా ఆర్థిక బహుమతిగా 500 రూపాయలతో సత్కరించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు..తెలుగు రాష్ట్రాల్లో ఫాసి గుర్తింపు పొందిన మొదటి మార్కెట్గా గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిలిచిన విషయాన్ని ఆయన స్పష్టంచేశారు. ఆహార పదార్థాల స్వచ్ఛత ప్రమాణాలను నాణ్యతను పాటించాలని సూచించారు.గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందని ఇతర రాష్ట్రాల వాళ్ళు మన మార్కెట్ సందర్శించి వెళ్తున్నారని ఇటువంటి మార్కెట్ కాపాడుకోవడం మన బాధ్యత అన్నారు. అదేవిధంగా వ్యాపారస్తులు అందరు స్వచ్ఛమైన ఆహారపదార్థాలు, నాణ్యమైన సరుకులు విక్రయించి మార్కెట్కు మంచి పేరు తేవాలని కాంక్షించారు. మార్కెట్ అభివృద్ధి కోసం అందరం కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ జాన్వెస్లీ ,సూపర్వైజర్ మహిపాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సిబ్బంది వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో అవినీతికి పాల్పడలేదని ప్రమాణం చేసి చెప్పగలవా?

- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్



నవతెలంగాణ కొమురవెల్లి

చైర్మన్ పదవిని అడ్డుపెట్టుకొని ఆలయంలో ఎలాంటి అవినీతికి పాల్పడలేదని ప్రమాణం చేసి చెప్తే శాశ్వతంగా రాజకీయాల నుండి తప్పుకుంటానని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్ మల్లన్న ఆలయ చైర్మన్ గీస బిక్షపతి కి సవాల్ విసిరారు. మంగళవారం కొమురవెల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాకు సంబంధం లేని సెల్ ఫోన్ రీ కార్డులను మార్పు చేసి కావాలని నా మీద అసత్య ఆరోపణలు చేస్తున్నారని తప్పు చేస్తే ఏ శిక్షకైనా సిద్ధమని అన్నారు. ఆలయ చైర్మన్ గిస బిక్షపతి డబ్బులు తీసుకొని ఆలయంలో అవుట్సోర్సింగ్ ఉద్యోగులను నియమించారని ఆరోపించారు. దాసారం గుట్ట ను మల్లన్న ఆలయానికి కొనుగోలు చేయాలని బిజెపి పార్టీ పోరాటం చేస్తే రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కలిసి దాసారపు గుట్టలో చైర్మన్ భాగస్వామ్యం తీసుకొని భక్తులకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. ఆలయ చైర్మన్, డైరెక్టర్ రఘువీరారెడ్డి కలిసి ఆలయ భూమిని ఆక్రమించి ఇతరులకు రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు. దాసారపు గుట్ట పైకి వేసి రోడ్డు కు మట్టి సప్లై చేసే సబ్ కాంట్రాక్టు తీసుకున్న మీరు ప్రభుత్వ భూమిలో మట్టి తవ్వి కాంట్రాక్టర్ వద్ద లక్షలు వసూలు చేయడం అబద్దమా అన్నారు. చైర్మన్ పదవిని అడ్డుపెట్టుకొని ఒగ్గు పూజారుల నుండి డబ్బులు వసూలు చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దండ్యాల వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి బొడిగం కృష్ణారెడ్డి, సనాది కరుణాకర్, వల్లపు రెడ్డి వెంకట్ రెడ్డి, ఎక్కల దేవి మధు తదితరులు పాల్గొన్నారు.

కేఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబలి కేంద్రాలు



నవతెలంగాణ - సిద్దిపేట: సిద్దిపేట పట్టణంలో కల్వకుంట్ల రంగారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబలి కేంద్రాలను పట్టణం విక్టరీ థియేటర్, గాంధీ నుండి కమాన్ కు వెళ్లే మార్గంలో వేసవి కాలం దృష్టియా ఏర్పాటు చేసినట్లు కె ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు అన్నారు. మంగళవారం కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో అంబలి తాగడం వల్ల వడదెబ్బ తట్టుకోవడానికి దోహదపడుతుందని అన్నారు. ప్రతి రోజు సిద్దిపేటకు వేలాదిమంది పనుల నిమిత్తం వస్తుంటారనీ, వారు అంబలి తాగడం వల్ల ఎండ నుండి ఉపశమనం పొందవచ్చని అన్నారు. కేఆర్ఆర్ ఫౌండేషన్ మా నాన్న పేరిట సిద్దిపేట పట్టణంలో ఇప్పటికె మూడు కేంద్రాలు ప్రారంభించామని, ఇకముందు చుట్టుపక్కల గ్రామాల్లో కూడా ప్రారం భిస్తామని , ఇంకెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండా రాజ్ కుమార్, ఎజాస్ పటేల్, వై రాజు గౌడ్, యుక్తం సురేందర్ గౌడ్, మహంకాళి రవి కుమార్, యూసఫ్, ఖదీర్, శ్రీకాంత్ వర్మ ,శ్రీనివాస్ గౌడ్, గిరి, మహేందర్, కిరణ్, లక్ష్మీనారాయణ, రమేష్, బొంతుల శ్రీనివాస్ గౌడ్, చిరు క్రాంతి, నల్ల ఈశ్వర్ ,నల్ల రమేష్ , రాకేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ

నవ తెలంగాణ - సిద్దిపేట

వాసవి క్లబ్ కార్యదర్శి చకిలం రవి - వినోదల వివాహ వార్షికోత్సవ సందర్భంగా వారి సహకారంతో మున్సిపల్ గోశాలలో గో సేవ, నిరాశ్రయుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం, వృద్ధ మహిళలకు చీరలు అందజేసినట్లు వాసవి క్లబ్స్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. తొడుపునూరి కృష్ణవేణి, ఆరవపల్లి హరికిరణ్, కార్యదర్శి కొమరవెల్లి కల్పన, ట్రెజరర్ బూరుగు వేణుగోపాల్, తిమ్మిశెట్టి విజయలక్ష్మి, పి ఆర్ ఓ అయిత శంకర్, మాంకాళ సంతోష్, మాంకాళ సుప్రియ, అల్లాడి వెంకటేశం, మురంశెట్టి శివకుమార్, సోమ దుర్గయ్య, తిమ్మిశెట్టి వీరేశం, తొడుపునూరి రమేష్, చింత సరోజ, అయిత మంజుల, బూరుగు సంతోషి, సోమ మంజుల, చకిలం రవి పాల్గొన్నారు.

శ్రీశైలంలో భవానీ క్లాసికల్ డాన్స్ ప్రదర్శన

నవ తెలంగాణ - సిద్దిపేట

శ్రీశైల మల్లికార్జున స్వామి దేవాలయంలో సోమవారం రాత్రి జరిగిన కళ వైభవంలో సిద్దిపేటకు చెందిన శ్రీ భవాని క్లాసికల్ డాన్స్ అకాడమీ గురువు డాక్టర్ జి.భవాని విజయ్, వారి శిష్య బృందం 20 మంది విద్యార్థులతో కళా ప్రదర్శన నిర్వహించారు. వినాయక కౌతమ్ పుష్పాంజలి, ఘననాయక , దశావతారాలు, ముద్దుగారే, యశోద, శివ స్తుతి, గంగాధర శ్రీశైల నాద, పేరిని నృత్యం, కూచిపూడి అంశాల పైన ప్రదర్శనలు ఇచ్చారు. దేవస్థానం ఈవో, డాక్టర్ సదాశివుడు, ఆస్థాన నాట్య గురువు, సాయి కృష్ణ లు నృత్య కళాకారులను దేవస్థానం సర్టిఫికెట్స్, స్వామివారి ప్రసాదంతో అభినందించారు.

ప్రజావాణి దరఖాస్తు మేరకు విచారణ

- తప్పులు చేస్తే ఎంతటి వారైనా సహించేది లేదు
- డీఎల్‌పీఓ మల్లికార్జున్ రెడ్డి



నవతెలంగాణ- దౌల్తాబాద్

సిద్దిపేటలో ఇటీవల మాధవిశెట్టి ఆనందం తండ్రి నాగయ్య 576 సర్వే నెంబర్ భూమికి సంబంధించిన దౌల్తాబాద్ పంచాయతీ కార్యదర్శి మెరుగు యాదగిరి గ్రామానికి చెందిన సయ్యద్ మాలంబి భర్త నసీరుద్దీన్ కు తప్పుడు తీర్మానం ఇవ్వడంతో మలంబి రిజిస్ట్రేషన్ చేయించుకొని హద్దులు పాతారు. దానిపై డిపిఓకు ఇటీవల ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. అదే మాదిరిగా రాజలింగు మల్లయ్య, తండ్రి సాయిలు, రాజలింగు రాములు తండ్రి సాయిలు లు గత 20 రోజుల క్రితం ప్రజావాణిలో డిపిఓ కు ఫిర్యాదు చేయడంతో మంగళవారం మండల కేంద్రమైన దౌల్తాబాద్ లో డి ఎల్ పి ఓ మల్లికార్జునరెడ్డి విచారణ చేపట్టినట్లు ఆయన అన్నారు. ఫిర్యాదు చేసిన స్థలాలను పరిశీలన చేసి నివేదికను డిపిఓ కు నివేదికను అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముత్యం గారి యాదగిరి, వార్డు సభ్యులు, మా శట్టి నరేష్ గుప్తా, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేంసారం నాగరాజ్, ఎంపీ ఓ గఫూర్ తోపాడు రైతాలు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్, మంత్రులకు పాలాభిషేకం



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ ఉమ్మడి మండలంలోని మీర్జాపూర్, అక్కన్నపేట మండలానికి ఎస్టి కోటలో ప్రత్యేక నిధులు కేటాయించడం పై హుస్నాబాద్ ఉమ్మడి మండలంలోని నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మిర్జాపూర్ గ్రామంలో సర్పంచ్ తరాల లత మహేందర్ ఆధ్వర్యంలో ఎంపీపీ లకవత్ మానస, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి సమక్షంలో కేసీఆర్, మంత్రి హరీష్ రావు,గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యే సతీష్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఉమ్మడి మండలానికి ఎస్టి కోట నుండి రూ.6 కోట్ల రూపాయలను కేటాయించడంపై హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో హుస్నాబాద్ అక్కన్నపేట మండలాల నాయకులు కేసీఆర్, మంత్రి హరీష్ రావు,గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యే సతీష్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జెడ్పిటిసి భూక్యమంగా, ఎంపీపీ లు లకవత్ మానస సుభాష్, మాలోతు లక్ష్మీ బీరు నాయక్, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, సర్పంచులు గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ఫ్లెక్సీలకు పాలాభిషేకం



నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట నియోజకవర్గానికి బంజారా భవనం, రెండు కోట్ల నిధులు కేటాయించినందుకు సీఎం కేసీఆర్, మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మంగళవారం నంగునూరు మండలం జేపీ తండా గ్రామంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బంజారా ప్రతినిధులు మాట్లాడుతూ బంజారాల కృషికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో పనిచేస్తుందన్నారు. తండాలను గ్రామపంచాయతీ చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందన్నారు. 10 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నారు.బంజారాలకు అన్ని రకాలుగా సంక్షేమ పథకాలు రిజర్వేషన్లు అందుతా ఉన్నాయని సిద్దిపేట నియోజకవర్గంలో ఉన్న బంజారా సోదరులందరూ సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని గ్రామ సర్పంచ్ భూక్య బిక్షపతి నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంపత్ నాయక్, డైరెక్టర్ కమలవ్వ, లక్ష్మణ్ నాయక్ బిక్షపతి, రమేష్ నాయక్, మల్లేష్, రాజేందర్, రమేష్, చంద్రశేఖర్, బంజారా నాయకులు, వార్డ్ మెంబర్లు, డైరెక్టర్లు,మహిళలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జాలపల్లిలో జోరుగా ఇసుక డంపులు



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో ఇసుక వ్యాపారులు జోరుగా ఇసుక వ్యాపారం నడిపించుకునేందుకు రైతుల వ్యవసాయ బావుల వద్ద ఇసుక డంపులు చేశారు. రాత్రికి రాత్రి అధిక ధరలకు ఇసుకను విక్రయిస్తున్నా రెవెన్యూ అధికారులకు పోలీస్ అధికారులకు కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దూల్మిట్ట మండలంలో రెవెన్యూ అధికారుల అండదండలతోనే జోరుగా ఇసుక రవాణా జరుగుతుందని ఇసుక వ్యాపారుల నుండి రెవెన్యూ అధికారులు ముడుపులు తీసుకుంటూ ఇసుక వ్యాపారాన్ని సాఫీగా సాగేందుకు సహకరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు అక్రమ ఇసుక రవాణా చేసే వ్యాపారులు నేరుగా వాగులోనే జెసిపిల సహాయంతో ఇసుకను ఏదేచ్ఛగా ఇసుక రవాణా చేస్తూ డంపులు చేసుకుంటున్న రెవెన్యూ అధికారులు పోలీసులు పట్టించుకోవడంలేదని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అక్రమ ఇసుక రవాణా చేసి డంపు చేస్తున్న ఇసుక వ్యాపారులపై ఇసుక వ్యాపారులకు సహకరిస్తున్న రెవెన్యూ అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు

కొండగట్టుకు బయలుదేరిన హనుమాన్ మాలధారణ స్వాములు



నవతెలంగాణ-మద్దూరు

41 రోజులపాటు హనుమాన్ మాలధారణ చేసిన స్వాములు మంగళవారం కొండగట్టుకు బయలుదేరారు ఈ సందర్భంగా హనుమాన్ ఆలయంలో ఆలయ అర్చకులు పానుగంటి తిరుపతయ్య వందమంది హనుమాన్ మాలాధారణ స్వాములకు ఇరుముడి కట్టి ఊరేగింపుగా భజనలు చేస్తూ కొండగట్టుకు బయలుదేరారు.

నవతెలంగాణ

మై టీ పాయింట్ సందర్శించిన సినీ హీరో సంపూర్ణేష్ బాబు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ప్రజ్ఞాపూర్ మల్లికార్జున టిఫిన్ సెంటర్ ప్రజలకు నాణ్యమైన తినుబండారాలు అందిస్తుందని సినీ హీరో సంపూర్ణేష్ బాబు అన్నారు. మంగళవారం ప్రజ్ఞాపూర్ లో మల్లికార్జున టిఫిన్ సెంటర్, మైటీ పాయింట్లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజ్ఞాపూర్ లోని రాజీవ్ రహదారి పక్కన మల్లికార్జున టిఫిన్ సెంటర్ వారు ఇటీవల నూతనంగా ప్రారంభించిన మై టీ పాయింట్ సందర్శించమన్నారు. మల్లికార్జున టిఫిన్ సెంటర్ ప్రజల మన్నన పొందుతూ, బ్రహ్మాండంగా కొనసాగుతుందన్నారు. యువ వ్యాపారవేత్త మల్లికార్జున టిఫిన్ సెంటర్ అధినేత మహేష్ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. యువత ఉద్యోగాల వైపు కాకుండా స్వయం ఉపాధి మార్గాలను అన్వేషించాలన్నారు. మల్లికార్జున టిఫిన్ సెంటర్ నిర్వహిస్తూ, నూతనంగా మై టీ పాయింట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మై టీ పాయింట్ మల్లికార్జున టిఫిన్ సెంటర్ లాగా వినియోగదారుల మన్న లలు పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సాయి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న టెన్త్ పరీక్షలు

నవ తెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మండల వ్యాప్తంగా టెన్త్ పరీక్షలు ప్రశాం తంగా కొనసాగుతున్నాయి. పురపాలిక కేంద్రంలోని జిహెచ్ఎస్ (కేసీఆర్ స్కూల్),జెడ్పిహెచ్ఎస్ (గర్ల్స్), లచ్చపేట వార్డులో గల జడ్పీహెచ్ఎస్,టిఎస్ మోడల్ స్కూల్లలో ఏర్పాటు చేసిన 4 పరీక్ష కేంద్రాల్లో మంగళవారం జరిగిన హిందీ పరీక్షకు 774 మంది విద్యార్థులు హాజరు కాగా ఒకరు గైర్హాజరయ్యారని మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ వెల్లడించారు.

సన్నాహక సమావేశానికి తరలిన విద్యుత్ ఉద్యోగులు



నవతెలంగాణ దుబ్బాక రూరల్

టీఎస్పీఈ జేఏసీ ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా సంగారెడ్డిలో సమ్మె సన్నాహక సమావేశం జరుగనుంది. ఐతే ఈ సమావేశానికి సిద్దిపేట్ డివిజన్ ,దుబ్బాక మండల చిట్టాపూర్ సెక్షన్ విద్యుత్ ఉద్యోగులు జేఏసీ కమిటీ సభ్యులు మంగళవారం బయలుదేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేతన సవరణ,ఆర్టిజన్ కన్వర్షన్ తో పాటు ఇతర అంశాలను టీఎస్యూఈఈయు సీఐటీయూ రాష్ట్ర నాయకులు చర్చించనున్నారని తెలిపారు. కార్యక్రమంలో చిట్టాపూర్ ఏఈ కనకయ్య ,టీఎస్యూఈఈ ప్రధాన కార్యదర్శి చంద్రరెడ్డి ,జిల్లా అధ్యక్షులు అశోక్, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవి, రాములు,స్వామి ఉన్నారు

అవగాహనతోనే బోదకాలు వ్యాధి నిర్మూలన



నవతెలంగాణ-నంగునూరు

అవగాహనతోనే ఫైలేరియా వ్యాధి నివారించవచ్చని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ప్రభాకర్ అన్నారు. మంగళవారం నంగునూరు మండలం రాజగోపాల్ పేట పిహెచ్ సిలో ఫైలేరియా (బోధకాలు) వ్యాధి గ్రస్తుల కు ఎమ్.ఎమ్.డీ.పి కిట్లు పంపిణీ చేశారు. ప్రతి పేషెంట్ కు టబ్, మగ్గు, సోప్, అయింట్ మెంట్, టవల్ ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు సూచనల మేరకు గ్రామాల వారీగా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి బోధ వ్యాధిగ్రస్తులను గుర్తించడం జరుగుతుం దన్నారు. గుర్తించిన వ్యాధిగ్రస్తులకు అవగాహన కల్పించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తమన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరి చేరవని తెలిపారు. దోమల నివారణ చర్యలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీల సహకారంతో దోమల నివారణ భాగంగా పారిశుద్ధ్య చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మలేరియా కార్యాలయ సీనియర్ ఎంటమాలజిస్ట్ సిహెచ్ఓ కొండయ్య, హెల్త్ సూపర్వైజర్లు చక్రధర్, చిన్న కొండయ్య, వెంకటరమణ, భూమక్క, సిబ్బంది రాజ మల్లయ్య, రమేష్ ,ఫార్మసిస్ట్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనున్న రాష్ట్ర ఆర్థిక మంత్రి



నవతెలంగాణ మెదక్ రూరల్

ఈ నెల 5 రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖా మంత్రి తన్నీరు హరీశ్‌రావు రామాయమపేట, మెదక్ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారని కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. ఆయా ప్రాంతాలలో ఏర్పాట్లను ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, రమేష్, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డిలతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఔరంగాబాద్‌లో నిర్మిస్తున్న నూతన ఎస్పీ కార్యాలయ భవనాన్ని సందర్శించారు. ఎప్పటి వరకు నిర్మాణాలు పూర్తవుతాయిని, కూలీలను అధికంగా పెట్టి పనులు త్వరితగతిన చేయాలని సూపర్వైజర్లను ఆదేశించారు. నూతన కలెక్టరేట్ భవనాన్ని పరిశీలించి చివరి దశలో ఉన్న గార్డెనింగ్ తో మిగిలిపోయిన చిన్న చిన్న పనులను వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను, కాంట్రక్టర్లను ఆదేశించారు. అనంతరం జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేసున్న రేడియాలజీ ల్యాబ్‌ను పరిశీలించారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్‌ను వివరాలడిగి తెలుసుకున్నారు. సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ కింద 9 అంశాలలో ఉత్తమ గ్రామ పంచాయతీలకు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమ ఏర్పాట్లు ఎంతవరకు వచ్చాయో పరిశీలించారు. రామాయంపేటలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ ఏర్పాట్లు, లబ్దిదారులకు అందించనున్న 304 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవ ఏర్పాట్లను, మౌలిక సదుపాయాల కల్పనను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చందు నాయక్, పంచాయత్ రాజ్ ఈఈ సత్యనారాయణ రెడ్డి, జిల్లా పరిషద్ సీఈఓ వెంక ట శైలేష్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, ఆర్.డి.ఓ. సాయి రామ్, తహశీల్దార్ శ్రీనివాస్, మునిసిపల్ కమీషనర్ జానకిరామ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలి





హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్

నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్ముకొని మద్దతు ధర పొందాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో సన్ ఫ్లవర్ (పొద్దుతిరుగుడు) పంట కొనుగోలు కేంద్రాన్ని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పొద్దు తిరుగుడు పంటకు క్వింటాలుకు రూ. 6400 ప్రభుత్వం మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని పలు రోడ్లకు ఎస్టీ కోట నిధుల రూ. 10కోట్ల రూపాయల మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.హుస్నాబాద్ మండలంలో రూ.2 కోట్ల 10 లక్షల రూపాయలు, అక్కన్నపేట మండలంలో రూ.2 కోట్ల 25 లక్షలు, కోహెడ మండలం బస్వాపూర్ రూ.2 కోట్ల 80 లక్షలు,

హుస్నాబాద్ గిరిజన భవన్ కు అదనంగా రూ. 2కోట్ల రూపాయలు మంజూరు అయినట్లు తెలిపారు. హుస్నాబాద్ ఎస్టీ గురుకుల రెసిడెన్షియల్ స్కూల్ కు అదనంగా 5కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రత్యేక నిధులు కేటాయించిన సీఎం కేసీఆర్, మంత్రులు హరీష్ రావు , సత్యవతి రాథోడ్ , ఎర్రబెల్లి దయాకర్ రావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి, హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్, అక్కన్నపేట ఎంపీపీ మా లోతు లక్ష్మీ బిల్లు నాయక్, జెడ్పిటిసి భూక్య మంగ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఐలేని అనిత రెడ్డి కౌన్సిలర్లు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు రైతులు పాల్గొన్నారు

అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-కోహెడ

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సింగరాయ ఫంక్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటుకు ముందు విద్యుత్ సమస్య విపరీతంగా ఉండేదని రాష్ట్ర ఏర్పాటు అనంతరం 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. గత తొమ్మిది సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి సాధించామన్నారు. సంక్షేమ పథకాల అమలుతో పేదల జీవితాల్లో వెలుగు నిండాయన్నారు. రైతులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి కెసీఆర్‌దేనన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు భీమా, 24 గంటల కరెంట్, కేసీఆర్ కిట్, కేజీ టూ పీజీ ఉచిత విద్య, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి లాంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు.

అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో 63 మంది లబ్దిదారులకు 63 లక్షల 7 వేల 63 లక్షల ఏడు వేల మూడువందల ఎనభై రూపాయల విలువగల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, జెడ్పీటీసీ నాగరాజు శ్యామల మధుసూదన్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, యువత నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామీణ పేదలకు కంటి వెలుగు వరం

నవతెలంగాణ-నంగునూరు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం గ్రామీణ పేద ప్రజలకు ఒక వరం లాంటిదని ఇంచార్జి ఎంపీడీవో వేణుగోపాల్ అన్నారు. మంగళవారం నంగునూరు మండలం దర్గపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. గ్రామాన్ని ప్రాంతాల్లో అనేకమంది పేదరికంతో ఇబ్బందిగా పడుతూ కంటి వైద్యం చేయించుకోలేకపోతున్నారని అలాంటి వాళ్ళ కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం చేపట్టిందన్నారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు కృష్ణ మేరకు గ్రామీణ ప్రాంతాలకే వైద్యులు వచ్చి ఉచిత నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజగోపాలపేట పిహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ నాయక్, క్యాంప్ ఇంచార్జ్ డాక్టర్ శివ కేశవ రెడ్డి, పీహెచ్ఎన్ హేమలత, సర్పంచ్ సీత బాలయ్య, స్థానిక



వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.